1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం | 18 అక్టోబర్ 2023 | www.navatelangana.com

ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి పలు విభాగాలను పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ శాసనసభ సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే.పాటిల్ సిద్దిపేట నియోజకవర్గ కేంద్రంలోని ఆర్డీఓ కార్యలయంలో ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి పలు విభాగాలను పరిశీలించారు. అసిస్టెన్స్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ గదిలో సువిధ యాప్ ద్వారా పని చేసే విదానం అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల అనుమతుల గురించి వివిధ యాప్ లో అప్లై చేసిన 24 గంటల్లో ఆర్వో లాగిన్ లోకి వెళ్లేలా పనిచేయాలన్నారు. రిటర్నింగ్ ఆఫీసర్ మీటింగ్ హాల్, కంట్రోల్ రూమ్, వీడియో వ్యూయింగ్ సెంటర్ ఆయా సిబ్బందితో మాట్లాడారు. సిబ్బంది ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలనీ, ఆయా విభాగాల గుర్చి సిబ్బందికి క్షుణ్ణంగా అధ్యయనం చేశాకే బాధ్యతలు అప్పగించాలన్నారు. ఆర్వో గది ముందు హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డిఓ, ఆర్ఓ రమేష్ బాబు, అర్బన్ తాసిల్దార్ దిలీప్ కుమార్ తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురంలోని అశోక్ నగర్ సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ దుర్మరణం చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మణికొండ ప్రాంతానికి చెందిన రహీమా(41) సంగారెడ్డి జిల్లాలోని కందికి తన కొడుకు మూటిన్‌తో కలిసి మోటార్ సైకిల్ పై బయలుదేరారు. వారితోపాటు ఆమె మూడేళ్ల మనవరాలు కూడా ఉంది. లింగంపల్లి నుంచి పటాన్‌చెరు వైపు వెళ్తుండగా అశోక్ నగర్ సమీపంలో ఆర్టీసీ బస్సును ఓవర్ టేక్ చేస్తూ అదుపుతప్పి బస్సును ఢీకొని మోటార్ సైకిల్ పైనుంచి కింద పడ్డారు. దీంతో రహీమా బస్సు టైరు కిందపడి అక్కడికక్కడే దుర్మరణం చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



కేసీఆర్‌ను మూడవసారి సీఎం చేదామనే ఎన్నికల పాట విడుదల

నవతెలంగాణ-మర్కుక్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ముచ్చటగా మూడోసారి సీఎంను చేద్దామంటూ.. బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్‌లు రూపొందించిన 2023-ఎన్నికల పాటల సీడీని రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు చేతుల మీదుగా ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డితో కలసి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గజ్వేల్ నియోజకవర్గంలో కేసీఆర్‌ను మెజారిటీతో గెలిపించడం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మర్కుక్ మండల పార్టీ అధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి, గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, బీఆర్ఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా అధికార ప్రతినిధి పండరి రవీందర్‌రావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ యావగారి సంతోష్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులున్నారు.

సిద్దిపేట సభ సక్సెస్



కిక్కిరిసిన సభా స్థలి..

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పట్టణంలో మంగళవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్ అయింది. నియోజకవర్గంలోని చిన్నకోడురు, నంగునురు, సిద్దిపేట పట్టణం, సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్, నారాయణ రావుపేట మండలా లలోని గ్రామాల నుంచి సీఎం కేసీఆర్ బహిరంగ సభకు భారీగా జనం తరలి వచ్చారు. డీజే సౌండ్, డప్పు చప్పుల్ల మధ్య అభిమానులు భారీ ఎత్తున వచ్చారు. మంత్రి హరీశ్‌రావు పై అభిమానంతో వివిధ గ్రామాల నుంచి ప్రజలు డ్యాన్సులతో, నినాదాలు చేసుకుంటూ సభాస్థలికి చేరుకున్నారు. కళాకారులు కనకవ్వ, మిట్టపల్లి సురేందర్, లక్ష్మి, సుషీలా, మధుప్రియాలు పాడిన పాటలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, యాదవ రెడ్డి, ఎఫ్ డీ సి చైర్మేన్ ప్రతాప్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, దామోదర్ రావు, మధుసూదనా చారి, జెడ్పీ చైర్‌పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు, అపర్ణ శ్రీనివాస్, ఫారుక్ హుసేన్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి, సోమిరెడ్డి, దేవేందర్ రెడ్డి, పక్రుద్దిన్,చిన్న, ప్రభాకర్ రెడ్డి, రమేష్ గౌడ్, మహిపాల్ రెడ్డి, మచ్చ విజిత వేణుగోపాల్ రెడ్డి, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులుతదితరులు పాల్గొన్నారు.

సభ హెడ్ లైన్స్..

- 5:45 హెలికాప్టర్ ద్వారా సభ స్థలికి సీఎం చేరుకున్నారు
- 5:55కు స్టేజి పైకి వచ్చారు
- మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, రోజా రాధాకృష్ణ శర్మ, మంజుల రాజనర్సు స్వాగతం పలికారు.
- 5:58 నుండి 6:12 వరకు మంత్రి హరీశ్‌రావు ప్రసంగించారు.
- 6:12 నుండి 6:30 వరకు సీఎం కేసీఆర్ స్పీచ్ ఇచ్చి, సభను ముగించారు.



సాదాసీదాగా..దాబాలో ఛాయ్

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేటలో సభ ముగియగానే హైదరాబాద్ వెళుతున్న సీఎం కేసీఆర్.. సిద్దిపేట దాబా వద్ద ఆగి ఛాయ్ తాగారు. సిద్దిపేటలో నాటి ఛాయ్ తాగిన రోజులను గుర్తు చేసుకున్నారు. ఢిల్లీకి రాజు అయి ఎన తల్లికి కొడుకు అన్నట్టుగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి అయినప్పటికీ సిద్దిపేటకు బిడ్డనే అనే మాటకు నిదర్శనంగా సీఎం ఛాయ్ తాగడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ముఖ్యమంత్రి హోదాలో ఛాయ్ తాగి.. సిద్దిపేటపై ప్రేమను చాటి చెప్పారు.



అప్రమత్తతతో పనిచేయాలి

నవతెలంగాణ-మెదక్‌ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల నిర్వహణకు గాను జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని టీంలు పూర్తి సంసద్ధతతో సిద్ధమై.. అప్రమత్తతతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఎన్నికల నోడల్ అధికారులతో ఆయా ఎన్నికల పనుల పురోగతి, సంసిద్ధత పై మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఆయా నోడల్ అధికారులు తమ తమ పనులు ముందస్తు ప్రణాళికతో చేసుకోవాలన్నారు. వారికి కేటాయిం చిన పనులకు సంబంధించి పూర్తి అవగాహన కలిగి ఉండాల న్నారు. అన్ని విధాల సంసిద్ధంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, ఆయా నోడల్ అధికారులు, సంగారెడ్డి ఆర్‌వో రవీందర్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్లు రాధాబాయ్, మహిపాల్ రెడ్డి, ఎన్నికల విభాగపు అధికారులు తదితరులు, పాల్గొన్నారు.

కేసీఆర్ కారణజన్ముడు

- డిక్షనరీలోనే కరువు అనే పదాన్ని తొలగించిన బిడ్డ కేసీఆర్
- సీఎంకు, సిద్దిపేట ప్రజలకు నా జీవితం అంకితం
- ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ-సిద్దిపేట, నంగునూరు

సీఎం కేసీఆర్ కారణజన్ముడని.. డిక్షనరీలోనే కరువు అనే పదాన్ని తొలగించిన బిడ్డ కేసీఆర్ అని మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేటలోని సిరిసిల్ల బైపాస్ రోడ్ వద్ద మంగళవారం సాయంత్రం జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి మాట్లాడుతూ.. ఒకప్పుడు సిద్దిపేట జిల్లా కావాలని.. గోదావరి జలాలు, రైలు సిద్దిపేటకు రావాలని, ఆసుపత్రి నిర్మించుకోవాలని ఉండేదన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ సీఎం కాగానే అవన్నీ తీరాయన్నారు. ఎమ్మెల్యే నాటినుండి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయినప్పటికీ వ్యవసాయాన్ని కొనసాగిస్తున్న రైతుబిడ్డ మన కేసీఆర్ అని అన్నారు. అందుకే రైతు గోసలు తెలిసి.. వారికి అన్ని రకాలుగా అండగా నిలిచారన్నారు. 'కొంతమంది కలను కంటారని... కానీ ఆ కలను సహకారం చేసుకున్న వ్యక్తి కేసీఆర్' అని మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఒకనాడు అన్నారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ సిద్దిపేటకు వచ్చినప్పుడు జిల్లా కేంద్రం చేయాలని వినతి పత్రం ఇచ్చిన కేసీఆర్, సీఎం అయిన తర్వాత తానే సిద్దిపేటను జిల్లా చేశారన్నారు. రూ.630 కోట్లు ఖర్చుపెట్టి సిద్దిపేటకు రైలును తీసుకొ చ్చారన్నారు. మూడు సంవత్సరాలలోనే కాళేశ్వరం ను పూర్తిచేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశాడన్నారు. ఇప్పు డు మరో కోనసీమను తలపిస్తుందన్నారు. ఒక్క ఛాన్స్ అం టున్న కాంగ్రెస్‌కు 11 సార్లు ఛాన్స్ ఇచ్చినా.. తాగునీరు , సాగునీరు తెలేదన్నారు. కానీ బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం పూర్తి చేసి సిద్దిపేట డిక్షనరీలో కరువు అనే పదాన్ని తొలగించిన బిడ్డ కేసీఆర్ అన్నారు. కేసీఆర్ ఆశీస్సులు, ప్రజల దయ మూలంగానే సిద్దిపేటకు సేవ చేస్తున్నా నన్నారు. తన శ్వాస ఉన్నంతవరకు సీఎం కేసీఆర్‌కు, ఇక్కడి ప్రజలకు తన జీవితం అంకితం చేస్తున్నానన్నారు. వారికోసం తన చర్మం వలిచి చెప్పులు కుట్టించినా తక్కువేనన్నారు.



సీనియర్లతో సమావేశమైన పట్నం మాణిక్యం

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రస్తుత రాజకీయా పరిస్థితులపై సమాలోచన చేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం తన నివాసంలో సమావేశం నిర్వహించారు. భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి,బీరయ్య యాదవ్, తెలంగాణ ఉద్యమకారులు, గంగా నర్సరీ అధినేత ఐసి మోహన్, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి , కొండాపూర్ ఎంపీపీ పట్లోళ్ల మనోజ్ రెడ్డి, సదాశివపేట మాజీ ఏఎంసీ చైర్మన్ కోడూరు రమేష్ , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులుగోపులారం ప్రేమానందం, ఇంద్రకరణ్ మాజీ సర్పంచ్ బిక్షపతి ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ ఇంద్రకరణ్, ప్రతాప్ రెడ్డి ఎల్లన్న టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, పట్లోళ్ల మల్లేశం కొండాపూర్ మండలం రైతుబంధు అధ్యక్షులు, యేసయ్య మాచిరెడ్డిపల్లి సర్పంచ్, ఎస్ మల్లేశం ముదిరాజ్ న్యాయవాది, మల్లేశం యాదవ్ వాటర్షెడ్ చైర్మన్, చింతల సాయన్న ఏఎంసీ డైరెక్టర్ సంగారెడ్డి, మహమ్మద్ షఫీ ఉద్దీన్, బీఆర్ఎస్ నాయకులు, పీఎంకే యువసేన నాయకులు పాల్గొన్నారు.



గుండారంలో పలువురు కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలో ని గుండారం గ్రామాని కి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ ఎల్కంటి తిరు పతి రెడ్డి, వార్డ్ సభ్యులు కాంగ్రెస్‌లో చేరారు. మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

అన్నపూర్ణదేవిగా విద్యాధరి



నవతెలంగాణ-వర్గల్

వర్గల్ శ్రీ విద్యాధరి సన్నిధిలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు నేత్రపర్వం చేస్తున్నా యి. రోజుకో అలంకారంతో అమ్మవారు భక్తుల ను కటాక్షిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మూడోరోజు శ్రీ అన్నపూర్ణదేవి అలంకారంతో దర్శనమిచ్చారు. అందరికీ అన్నం పెట్టే అమ్మగా అన్నపూర్ణను భక్తులు కొలుస్తారు. అన్నపూర్ణాదేవిని కొలిస్తే ఎప్పుడు ఆహారానికి ఇబ్బంది ఉండదని అమ్మను కొలిచిన వారి గృహం సౌభాగ్యంతో వర్ధిల్లుతుందని భక్తుల నమ్మకం. వేదపండితులు గణపతి పూజ, మంత్రపుష్పాది కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్టుకు పంచామృతాలతో మహాభిషేకం నిర్వహించారు. అనంతరం పూజలు, సప్తశతి పారాయణం, మూల మంత్రహావనం నిర్వహించారు. భక్తులు అమ్మవారి దర్శించుకొని కట్నకానుకలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



బీజేపీలో చేరిన యువత

నవతెలంగాణ-మిరుదొడ్డి

అల్వాల గ్రా మంలోని వివిధ పార్టీలకు చెందిన యువకులు బీజేపీ పార్టీలో చేరారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ ఆధ్వ ర్యంలో మంగళవారం శక్తి కేంద్ర ఇం చార్జ్ డాక్టర్ రవీందర్, గుర్రప్ప నిఖిల్, అనిల్ యాదవ్, బూత్ అధ్యక్షులు ఎ ారి ఆధ్వర్యంలో సుమారు 50 యువ కులకు ఎమ్మెల్యే రఘునందరావ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ పాలన చేయడం సరికాదని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-సంగారెడ్డి

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వీర పోలీసుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21న 'పోలీస్ ఫ్లాగ్ డే'గా పాటిస్తూ.. 8వ తరగతి నుండి పోస్ట్ గ్రాడ్యు యేషన్ వరకు విద్యార్థులకు ఆంగ్లం/తెలుగు/ఉర్దూ భాషలలో ఆన్లైన్ ద్వారా వ్యాస రచన పోటీని నిర్వహించనున్నట్టు జిల్లా ఎస్పీ రూపేష్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థిని, విద్యార్థులకు అధిక సంఖ్యలలో పాల్గొనాలన్నారు. ఈ వ్యాస రచన పోటీలను 2-కేటగిరీలుగా 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు 'ప్రభావవంతమైన పోలీసింగ్ కోసం సాంకేతికతను ఉపయోగించడం'.. డిగ్రీ అంతకంటే ఎక్కువ గల విద్యార్థులకు 'సోషల్ మీడియా దుర్వినియోగాన్ని ఎదుర్కోవడంలో పోలీసుల పాత్ర' అనే అంశాలపై వ్యాస రచన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలో పాల్గొనడానికి https://forms.gle/b7bejvzfo6j29Vuz6 లాగిన్ అయి వ్యాసాన్ని పేపర్ పై వ్రాసి గాని ఇమేజ్ లేదా పిడిఎఫ్ ఫార్మాట్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. వ్యాసం 500 పదాలకు మించకూడదన్నారు. ప్రతి భాషలో 1వ, 2వ, 3వ బహుమతులు/మెమెంటోలు అందజేయబడతాయన్నారు. వ్యాస రచన సమర్పించడానికి ఈనెల 23 చివరి తేదీ అన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ పాలనలో రక్తం పారింది

బీఆర్ఎస్ పాలనలో నీరు పారుతున్నది



నవతెలంగాణ-సిద్దిపేట, నంగునూరు

రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్, బీజేపీ పాలనలో రక్తం పారిందని.. కానీ బీఆర్ఎస్ పాలనలో మాత్రం నీరు పారుతున్నదని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేటలోని ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి అమరవీరుల స్థూపం వద్ద బీఆర్ఎస్ పార్టీని ప్రమాణాలు చేయమంటున్నారని, రేవంత్ రెడ్డి అంటే బ్రీఫ్ కేసులు మోసిన వాడని, తనకు అమరవీరుల స్తూపం తాకే అర్హత లేదన్నారు. కర్ణాటక నుంచి ఎందుకు డబ్బులు వస్తున్నాయని, ఎందుకు పట్టుబడుతున్నాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధును పెంచుతామని అంటున్నారని, ఇంతకు దాని సృష్టికర్త కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు షాక్‌లు, పాముకాట్లు తప్పా ఏమీ లేదన్నారు. బీజేపీ వారు రజాకర్ల గురించి మాట్లాడు తున్నారని, మణిపూర్‌లో ఏం జరిగిందని ప్రశ్నించారు. సిద్దిపేట లో మరోమారు హరీశ్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

అమర లాబ్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలి
- సీఐటీయూ ఆధ్వర్యంలో పరిశ్రమల తనిఖీ కార్యాలయం వద్ద ధర్నా



నవతెలంగాణ-రామచంద్రాపురం

అమర ల్యాబ్స్ కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రామచంద్రాపురంలో గల పరిశ్రమల తనికీ కార్యాలయం వద్ద మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రాజయ్య మాట్లాడుతూ.. పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని, విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే బొల్లారంలోని అమర ల్యాబ్స్ పరిశ్రమ యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. యాజమాన్యం నిర్లక్ష్యం మూలంగానే ఇటీవల బొల్లారం, కాజిపల్లి, బొంతపల్లిలో అనేక పరిశ్రమలలో ప్రమా దాలు జరిగి కార్మికులు, ఉద్యోగులు మరణిస్తున్నారన్నారు. పరిశ్రమల యజమానులకు లాభాల మీద ఉన్న దృష్టి తగిన భద్రత చర్యల మీద లేదన్నారు. కోట్ల రూపాయలు సంపాదించడం తప్పా.. కార్మికుల, ఉద్యోగుల ప్రాణాలను గురించి ఏమాత్రం ఆలోచించడం లేదన్నారు. అనుభవం ఉన్న కార్మికులను పనిలో పెట్టుకోకపోవడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అలాగే రసాయన పదార్థాలకు తగిన వెంటిలేషన్ లేకపోవడం ద్వారానే ఈ ప్రమాదాలు జరుగు తున్నాయని అనేక పరిశ్రమల ప్రమాదాలు తెలియజేస్తున్నా యన్నారు. పరిశ్రమల తనీకీ అధికారులు ఏ ఒక్కరోజు కూడా ఏ ఒక్క పరిశ్రమను కూడా తనకి చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమానులు ఇష్టానుసారంగా భద్రతను గాలికి వదిలేసారన్నారు. అందుకే జిల్లాలోని అన్ని పరిశ్రమల్లో ఆకస్మికంగా తనిఖీలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే తనిఖీ కార్యాలయం వద్ద వద్ద నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. అనంతరం తనిఖీ కార్యాలయం అధికారులకు సీఐటీయూ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్, సత్తయ్య, నరసింహ, శ్రీనివాస్ గౌడ్, మల్లయ్య, శ్రీనివాస్, మురళి ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





తనిఖీల్లో రూ.10 లక్షలు పట్టివేత

- అత్తాపూర్ నుంచి కర్ణాటకకు తరలిస్తుండగా పట్టుకున్న అధికారులు
- కారు సీజ్.. జిల్లా ఎన్నికల అధికారికి నగదు అందజేత

నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు ఔటర్ రింగ్ రోడ్డు ముత్తంగి టోల్ ప్లాజా వద్ద మంగళవారం సాయంత్రం జిల్లా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారుల తనిఖీల్లో రూ.10 లక్షలను పట్టుకున్నారు. జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ సూపర్ డెంట్ మన్నెమ్మ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం సాయంత్రం మండలంలోని ముత్తంగి టోల్ ప్లాజా వద్ద ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్, టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. అయితే హైదరాబాద్‌లోని అత్తాపూర్ నుంచి కర్ణాటకకు ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.10లక్షలను కారులో తరలించడాన్ని గుర్తించి.. నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇదే క్రమంలో కారు నడుపుతున్న వ్యక్తి పారిపోతుండగా పట్టుకొని కారు సీజ్ చేయడంతో పాటు పది లక్షల రూపాయలు జిల్లా ఎన్నికల అధికారికి అప్పజెప్పారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ సీఐ మోహన్ కుమార్, డిటిఎఫ్ సిఐ శంకర్, ఎస్సై అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.

మైసమ్మ మాతకు చింతా ప్రభాకర్ ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-సదాశివపేట

బీఆర్ఎస్ బీ-ఫామ్ అందుకున్న సందర్భంగా సదాశివపేటలోని గడి మైసమ్మ మాతకు సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చింత ఆయన మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో రాబోయే ఎన్నికల్లో విజయం సాధిస్తాననే నమ్మకం ఉందన్నారు. పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. 2023 మేనిఫెస్టో ద్వారా అన్ని వర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ పి.రేణుక శివకుమార్ కోఆప్షన్ సభ్యుడు కోడూరి అంజయ్య, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దుర్గామాత ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్



నవతెలంగాణ-రామచంద్రాపురం

దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా మంగళవారం భారతినగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజీ కాలనీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనం చేశారు. తదనంతరం అదే కాలనీలోని బీ పార్క్‌లో దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆదర్శ రెడ్డి, మోహన్‌గౌడ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



గాయపడిన అమరా ల్యాబ్ కార్మికుడు మృతి

మృతుడి కుటుంబానికి రూ.26 లక్షల నష్ట పరిహారం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం పారిశ్రామికవాడాలోని అమరా ల్యాబ్‌లో ఇటీవలే ప్రమాదంలో గాయపడిన రంగారావు (32)అనే కార్మికుడు చికిత్స పొందుతూ అపోలో డీఆర్‌డీఓ ఆసుపత్రిలో మృతి చెందా డు. దీంతో స్థానిక కార్మిక నాయకులు ఆనంద్ కృష్ణారెడ్డి, వి.వరప్రసాద్ రెడ్డి పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి మృతుడి భార్య బిడ్డలకు నష్టపరిహారం అందజేయాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన పరిశ్రమ యాజమాన్యం రంగారావు కుటుంబానికి రూ.26 లక్షల నష్టపరిహారాన్ని అందించేందుకు ముందుకు వచ్చింది. తక్షణ సాయంగా అంత్యక్రియలకు లక్ష రూపాయల నగదును అందజేశారు. మరో రూ.5 లక్షల చెక్కును అకౌంట్ ట్రాన్స్‌ఫర్ చేశారు. త్వరలో మిగతా పరిహారం రూ.20 లక్షలను మృతుడు పిల్లలు, భార్య పేరిట ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసేందుకు ఒప్పందం చేశారు. ఒకవేళ నష్ట పరిహారం ఇవ్వడం ఆలస్యం అయితే పరిశ్రమ యాజమాన్యంపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా చూస్తామని నాయకులు యాజమాన్యానికి సూచించారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలిచిన నాయకులకు కార్మికుడి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి, రవితేజ, గిరి, పరిశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ జిల్లా స్పోక్స్ పర్సన్, జిల్లా జనరల్ సెక్రటరీగా మాధవరెడ్డి, సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి

కాంగ్రెస్ పార్టీ జిల్లా స్పోక్స్ పర్సన్‌గా మాధవరెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీగా సుధాకర్ రెడ్డిలకు నియామక పత్రాలను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షురాలు నిర్మల జయప్రకాశ్ రెడ్డి మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలో ఐదు నియోజకవర్గాల్లో పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాహెర్ పాషా తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో సాగుతున్నాయి. కమిటీ నిర్వాహకులు వివిధ కాలనీలో నిర్వహిస్తున్న దుర్గమాతను ప్రత్యేక రూపాల్లో సుందరంగా అలంకరించి కొలువుదీర్చారు. బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.నీహారిక-వరప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని దర్శించుకున్నారు. అనంతరం కమిటీ నిర్వాహకులు ఆయా మండపాల వద్ద కౌన్సిలర్ నీహారిక-వరప్రసాద్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నీహారిక-వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలంతా సుఖ:సంతోషాలతో జీవించాలని కోరుకున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కమిటీ నిర్వాహకులు, భక్తులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



ఉజ్వల కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని ఉజ్వల జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబురాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు ఉదయం నుంచి రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో ఉల్లాసంగా బతుకమ్మ ఆడారు. కళాశాల ఆవరణలో వారు బతుకమ్మలతో పాటు కోలాటం, దాండియా ఆడుతూ డిజె పాటలతో నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడ చూసినా పూలతో దేవుళ్ళను పూజించే మన దేశ సంస్కృతిని కనుల పండుగ చూపెట్టడం జరిగిందన్నారు. కానీ తెలంగాణలో మాత్రమే పూలను పూజించే సంస్కృతం ఈ బతుకమ్మ ద్వారా కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఘు వర్ధన్ రెడ్డి, డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, కరస్పాండెంట్ వెంకటేశం, లెక్చరర్లు సునీత, వరలక్ష్మి, ప్రియాంక, సంధ్య, వినయ్, చంద్రశేఖర్, నరసింహులు, రాజు, శ్రీకాంత్, నరేష్, ప్రవీణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శాండ్విక్‌లో హెచ్ఎంఎస్ కాగడా గుర్తునే గెలిపించాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలోని శాండ్విక్ పరిశ్రమలో ఈనెల 19న జరిగే కార్మిక సంఘం ఎన్నికల్లో హెచ్ఎంఎస్ కాగడా గుర్తునే గెలిపించాలని హెచ్ఎంఎస్ జాతీయ నాయకులు సుదర్శన్ రావు కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం జరిగిన గేట్ మీటింగ్‌లో ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. మంచి వేతన ఒప్పందం కోసం హెచ్ఎంఎస్ కాగడ గుర్తుకే ఓటేసి గెలిపించగలరని పరిశ్రమ కార్మికులకు పిలుపునిచ్చారు. శాండ్విక్ యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఆర్.ఈశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఎలాంటి ఎంక్వయిరీ లేకుండా 130 మందికి ఇంక్రిమెంట్ కట్ చేశారన్నారు. ఏడాదికి రూ.4 వేలు నష్టపోతున్నార మన్నారు. మెడికల్ హెల్త్ స్కీం, పెన్షన్ స్కీం, వేతన ఒప్పందం, స్వేచ్ఛ స్వాతంత్రం, గౌరవ జీవనంకై కాగడా గుర్తు హెచ్ఎంఎస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, యూని యన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి.సాంబశివరావు, జె.బాలకృష్ణ, కార్యవర్గ సభ్యులు రాజు తదితర కార్మికులు పాల్గొన్నారు.

విధులను సక్రమంగా నిర్వర్తించాలి



నవతెలంగాణ-మెదక్‌ప్రాంతీయ ప్రతినిధి

అన్ని రకాల ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు వారికి కేటాయించిన ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సూచించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో ఎస్పీ రూపేష్‌తో కలిసి స్టాటస్టిక్ సర్వేలెన్సు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, వీడియో సర్వలెన్స్ బృందాలు, వీడియో వీవింగ్ బృందాలు, ఎంసీసీ, సీ-విజిల్, సహాయ వ్యయ పరిశీలన బృందాలు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్ఓలు, ఏఆర్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అధికారులందరూ ఎన్నికల నిబంధన మేరకు పనిచేయాలన్నారు. నియోజకవర్గాల వారీగా అన్ని బృందాలు తమ విధులు బాధ్యతగా పూర్తి అవగాహనతో చేయాలన్నారు. వనరబులిటీ మ్యాపింగ్ చేయాలన్నారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం తప్పులు జరిగితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అకౌంటింగ్ బృందం అకౌంట్ రిజిస్టర్ల నిర్వహణ, ముఖ్యంగా షాడో రిజిస్టర్ నిర్వహణ, అభ్యర్థుల వ్యయం బుక్ చేయడం, తదితర అంశాలపై పూర్తిస్థాయి అవగాహనతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. వీడియో సర్వేలెన్సు బృందాలతో ఫ్లైయింగ్ స్క్వాడ్ టీంలు వారి విధులకు సంబంధించిన వీడియోలు అన్నింటిని పరిశీలించి ఎక్కడైనా ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరిగినట్లయితే సంబంధిత రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకువెళ్లాలని ఆదేశించారు. ప్రతీ అంశాన్ని సునిశితంగా పరిశీలించి నివేదిక ఇవ్వాలన్నారు. ఎస్ఎస్‌టి, వీఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ, సర్వేలెన్సు బృందాలు కమ్యూనిటీ హాళ్లు, ఫంక్షన్ హాళ్లతో పాటు, మ్యారేజ్ హాల్‌లను సైతం తనిఖీ చేసి అక్కడ ఏమైనా ఎన్నికలకు సంబంధించిన ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తుంటే ఆ వివరాలను తక్షణమే సమర్పించాలన్నారు. అన్ని బృందాలు వారికి కేటాయించిన పనులను సరైన విధంగా ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఓటరు/ఓటర్లను గాని ఓటు వేయకుండా అడ్డగించిన, ప్రభావితం చేసిన, భయభ్రాంతులకు గురి చేయడం, ప్రలోభా లకు గురిచేసిన అది వనరబిలిటీగా పరిగణించడం జరుగుతుందన్నారు. ఓటర్ అవేర్నెస్ ఫోరంలను ఏర్పాటు చేయాలని తెలిపారు. పరిశ్రమల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలను ఆయా రిటర్నింగ్ అధికారులు, సెక్టోరియల్ అధికా రులు సందర్శించి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు నివేదిక నివ్వాల న్నారు. అదేవిధంగా రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను పరిశీలించాలని ఆరోలకు సూచించారు. స్వీప్ కార్యక్రమాలు విస్తృతంగా జరగాలన్నారు. జిల్లా ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ.. ఎన్నికలు పూర్తయ్యే వరకు అందరూ అప్రమ త్తంగా ఉండాలని, ఎన్నికలు నిష్పక్షపాతంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా చూడాలని కోరారు. ఎన్నికల నోటి ఎకేషన్ వచ్చే లోగా చేయాల్సిన ఆయా పనులు సంబం ధిత బృందాలు నిర్దేశిత సమయంలో గా ప్రణాళికతో పూర్తి చేసుకోవాలన్నారు. అధికారులందరు సమన్వయంతో పని చేయాలని ఆయా బృందాలు వారి పనులు పకడ్బందీగా చేయాలన్నారు. అనుమానాస్పద డబ్బు రవాణా, మద్యం, వివిధ రకాల వస్తువుల రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టా లన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, అడిషనల్ ఎస్పీ అశోక్, డీఎస్పీలు, ఎఫ్ఎస్‌టీ, ఎస్ ఎస్‌టీ, వీడియో సర్వైలెన్సు బృందాల అధికారులు, సెక్టరి యల్ అధికారులు, అసిస్టెంట్ ఎక్స్ పెండీచర్ అబ్జర్వర్లు, డీఆర్ఓ నగేష్, రిటర్నింగ్ అధికారులు, ఏఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

పారా లీగల్ వాలంటీర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవధికారి సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికారి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. సుదర్శన్ సూచనలతో జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి జే. హనుమంతరావు న్యాయ సేవాధికారి సంస్థ తరపున ఉచితంగా న్యాయ సేవలు అందించడానికి ఔత్సాహికుల నుంచి పారా లీగల్ వాలంటీర్లను సేవలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. అభ్యర్థులు నేటి నుండి ఈనెల 31 వరకు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యాలయం సంగారెడ్డి జిల్లా కోర్టు భవనంలో ఇవ్వాలని కోరారు.

మహిళ అదృశ్యం



నవతెలంగాణ-సంగారెడ్డి

దర్గాకు వెళ్లి వస్తాను అని చెప్పి ఇంట్లో నుంచి బయటికి వెళ్లిన ఓ మహిళా అదృశ్యమైంది. ఈ ఘటన సంగారెడ్డిలో జరిగింది. సీఐ శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి పట్టణం రిక్షా కాలానికి చెందిన తాహెరాబేగం ఈనెల 12న సాయంత్రం 4.00 గంటలకు సదాశివపేటలోని 'మహబూబ్ పాషా దర్గా'కు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లింది. అలా వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి రాలేదు. దీంతో ఆమె కుటుంబ సభ్యులు దర్గాలు, మసీదుల దగ్గర, అనాథ ఆశ్రమంలో వెతికినా ఆచూకీ లభ్యమవ్వలేదు. దీంతో ఆమె కుమారుడు సయ్యద్ ఖలీల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా ఆమె ఆచూకీ తెలిస్తే సంగారెడ్డి టౌన్ పిఎస్ 08455-276333కు లేదా ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 8712656718కు సమాచారం ఇవ్వాలన్నారు.

రసాయన పరిశ్రమలో అపార అవకాశాలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

తగిన నైపుణ్యాలతో విద్యార్హత సాధించిన వారికి రసాయన పరిశ్రమలో అపార అవకాశాలు ఉన్నాయని చెన్నైలోని జెజియాంగ్ శరణ్ కెమికల్ టెక్నాలజీ ముఖ్య కార్య నిర్వహణాధికారి, అధ్యక్షుడు డాక్టర్ శరణ్ బసప్ప అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో (జీఎస్పీ) 'రసాయనశాస్త్రం, రసాయన పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు' అనే అంశంపై మంగళవారం ఆయన అతిథ్య ఉపన్యాసం చేశారు.అనేక కెమిస్ట్రీ ఉద్యోగాలు ల్యాబ్ ఆధారితమైనప్పటికీ, ఫీల్డ్ వర్క్ ఆఫీసు పని, విద్యాబోధన వంటి అవకాశాలు కూడా ఉన్నాయని, ఆయా ఉద్యోగాలకు తగిన అర్హత (బ్యాచిలర్ డిగ్రీ నుంచి పీహెచ్ డీ వరకు) కలిగి ఉండాలన్నారు. ఉన్నత స్థాయిలో వ్యాపార అనుసంధానం, బడ్జెట్ నిర్వహణ వంటవి వీటికి అదనమన్నారు.వాతావరణ శాస్త్రాలు, రసాయన ఇంజనీరింగ్, పర్యావరణం, ఘన- స్థితి భౌతికశాస్త్రం, ఫోరెన్సిక్ సైన్స్, బయోకెమిస్ట్రీ, మెడిసిన్, అగ్రికల్చరల్ సైన్స్‌తో సహా రసాయన శాస్త్రవేత్తలకు అందు బాటులో ఉన్న విభిన్న కెరీర్ అవకాశాల గురించి ఆయన వివరించారు. అలాగే వివిధ రకాల కెమికల్ కంపెనీలు, ఫార్మా వ్యాపారాల గురించి చెప్పడంతో పాటు ఔషధ అభివృద్ధి ప్రక్రియలోని వివిధ దశలను విడమరిచి చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు జవాబులిచ్చి ఆకట్టుకున్నారు. అలాగే స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'ఐపీఏ విద్యార్థి విభాగాన్ని' ఐపీఏ తెలంగాణ ఇన్చార్జి సాయి నాథ్ జ్యోతి ప్రజ్వలనతో లాంఛనంగా ప్రారంభించారు. దీనివల్ల ఫార్మాస్యూటికల్ పరిశ్రమపై అవగాహన ఏర్పడడంతో పాటు విద్యార్థుల పరిచయాలను పెంచుకోవడానికి ఐపీఏ తోడ్పడుతుందన్నారు. ఇన్నాచురా సెంటిఫిక్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో వ్యవస్థాపకుడు డాక్టర్ నందన్‌కుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత, ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ అతిథు లను విద్యార్థులకు పరిచయం చేసి, వారిని సత్కరించారు. కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ శ్రీకాంత్ గటడి వందన సమర్పణతో ముగిసింది.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని సిద్దాపూర్ వెళ్లే కాలనీ మార్గమధ్యంలో కలర్ స్కూల్ పక్కనగల రోడ్డులో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు ఎస్సై వెంకట్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతిని వయసు 30 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉంటుందని తెలిపారు. ఎవరైనా గుర్తు పడితే సమాచారం అందించాలన్నారు.

నిజాంపేటలో పర్యటించిన చింతా ప్రభాకర్



నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని నిజాంపూర్ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుచ్చన్న గారి రామచంద్ర రెడ్డి ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిలను రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్, సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ మంగళవారం పరామర్శించారు. వచ్చే ఎన్నికల్లో తనను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం టీజెఆర్ యువసేన నుంచి షకీల్ అహ్మద్ మరో 20 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరగా.. వారికి పార్టీ కండువాలు కప్పి చింతా ప్రభాకర్ సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవరెడ్డి ఇంటికి కూడా వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరగా.. మాధవరెడ్డి స్పందిస్తూ తప్పకుండా తమ వెంట ఉంటామని చెప్పారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి ఇంటి వెళ్ళగా ఆయన ఘనంగా శాలువాలతో బొకేలతో స్వాగతం పలికారు. అందరు కలిసి చింతా ప్రభాకర్ వెంటే ఉంటామని చెప్పి.. మద్దతు ఇస్తామని మాటిచ్చారు. స్థానిక ఎంపీటీసీ మాధవరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ సొసైటీ డైరెక్టర్ విఠల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్,, రైతుబంధు అధ్యక్షులు పట్లోళ్ల అమరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడిల సుధీర్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, వెల్టూర్ సర్పంచ్ లక్ష్మారెడ్డి, కోల్కూరు మాజీ సర్పంచ్ మాణిక్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ కాంగ్రెస్ ప్రచారం



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని మంగంపెట్‌తో పాటు వివిధ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు వడ్డే కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సోలక్‌పల్లి సర్పంచ్ దాసరి శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం ఎంపీపీ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్, ఉపాధ్య క్షులు గంగు రమేష్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ గౌడ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పథకాలను వివరించారు. కార్యక్రమంలో కొడకంచి,లక్ష్మీపతి గూడెం, మంగంపేట, సోలక్పల్లి, రాళ్లకత్వ ,వావిలాల, ఊట్ల, పెద్దమ్మ గూడెం గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నేతలు అనంతగిరి యాదవ్, శ్రీనివాస్, నరేందర్ గౌడ్, రాజుగౌడ్, రవి బృందాలు తదితరులు పాల్గొన్నారు.



శివాలయానికికి భోజిరెడ్డి రూ.50వేల విరాళం

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన జీవన జ్యోతిర్లింగ శివాలయ నిర్మాణానికి జిన్నారం కోదండ రామాలయం దేవస్థానం చైర్మన్ బురెడ్డిగారి భోజిరెడ్డి మంగళవారం శివాలయ కమిటీ ప్రతినిధులకు రూ.50 వేల విరాళాన్ని అందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నీలం సంజీవ, నాయకులు నరసింహారెడ్డి, వార్డు మెంబర్ గొర్ల శ్రీనివాస్ యాదవ్, శివ భక్తులు బుక్క శ్రీకాంత్ నీలం నరసింలు, మంద రమేష్, జిన్నారం గ్రామస్తులు పాల్గొన్నారు.

తొమ్మిదేండ్లలో గుమ్మడిదలకు ఒరగబెట్టిందేమీ లేదు

రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నవరత్నాల పథకాలు గుర్తుకు రాలేదా

- ఎమ్మెల్యే పై ధ్వజమెత్తిన నీలం మధు ముదిరాజ్
- సబండవర్గాల వద్దకు వెళ్లి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి
- కొనసాగుతున్న పాదయాత్ర

నవతెలంగాణ-గుమ్మడిదల

తొమ్మిదేళ్ల పాలనలో గుమ్మడిదల మండలానికి స్థానిక ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఒరగబెట్టిందేమీ లేదని.. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నవరత్నాల పథకాలు గుర్తుకు రాలేదా అంటూ నీలం మధు ముదిరాజ్ విమర్శించారు. కనీసం సామాన్య ప్రజలకు గౌరవం ఇవ్వని ఎమ్మెల్యేను ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పాదయాత్రలో భాగంగా రెండోరోజైన మంగళవారం పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర సాధన కోసం తాను ముందుండి పోరాటం చేశానని.. ఈ నేపథ్యంలోనే రాష్ట్రం సిద్ధించిన వెంటనే బీఆర్ఎస్ తరఫున చిట్కుల్ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. నాటి నుంచి ప్రజా సేవలోనే ఉన్నట్టు గుర్తు చేశారు. సీఎం కేసీఆర్, కేటీఆర్‌ల సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు. ఎల్లప్పుడూ ప్రజల కోసం పనిచేస్తున్న తనకు ఎమ్మెల్యే టికెట్ ఇస్తారని ఆశించిన ప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వం డబ్బు మూటలకే విలువనిస్తూ నిరుపేద కుటుంబానికి తనపై చిన్నచూపు చూస్తున్నదన్నారు. దీంతో సబ్బండవర్గాలు ఏకమై తనను ఇండిపెండెంట్‌గా పోటీ చేయాలని చెప్పడంతో.. వారి సూచనలతో పోటీకి సిద్ధమైనట్టు చెప్పారు. ధన బలానికి, ఆత్మగౌరవానికి జరుగుతున్న ఈ పోరాటంలో బడుగు బలహీన వర్గాల ప్రజలంతా తనకు ఓటేసి గెలిపించాలని కోరారు. కాగా నియోజకవర్గం స్థాయి ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, కార్యకర్తలు, మహిళలు, రోజువారిగా నీలం మధు వెంట పాదయాత్రలో పాల్గొంటూ.. చిట్టచివరి గ్రామంలో అక్కడే పల్లెనిద్ర కార్యక్రమం చేపడుతున్నారు.



మురుగులోనే ప్రయాణం


- రోడ్లుపైనే డ్రయినేజీ నీరు..
- బయటికి వెళ్లాలంటే ముక్కు మూసుకోవాల్సిందే
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న బీడకన్నె ఎస్సీ కాలనీవాసులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-ఝరాసంగం

ఇంట్లో నుంచి బయటికి రావాలంటే మురుగులో ప్రయాణం చేయాల్సిందే. కంపు కొడుతున్నా ముక్కు మూసుకుని రాకపోకలు సాగించాల్సిందే. ఇంకుడు గుంతలు నిండి మురుగు నీరు మొత్త రోడ్లపైకి చేరుతున్నది. దీంతో తప్పని పరిస్థితుల్లో అక్కడి ప్రజలు ఆ మురుగునీటిలోనే ప్రయాణం చేస్తున్నారు. ఇంతటి దౌర్భాగ్య పరిస్థితి మండల పరిధిలోని బీడకన్నె గ్రామంలో నెలకొన్నది.

బీడకన్నే గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి నాలుగు అడుగుల దూరంలోనే ఈ మురుగునీరు రోడ్లపై పారుతున్నది. గ్రామంలో ఉన్నది అన్ని నిరుపేద కుటుంబాలే. చిన్న చిన్న పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. కాగా వారికి మురుగు సమస్య తలనొప్పిగా మారింది. ఈ కాలనీలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఉన్నప్పటికీ ఇళ్లల్లో నుంచి వచ్చే మురుగు నీరు రోడ్డుపైనే ప్రవహిస్తోంది. ఇంకుడు గుంతలు సైతం నిండిపోయాయి. డ్రైనేజీ వ్యవస్థకు రోడ్డు క్రాసింగ్ దగ్గర గత పదేండ్ల క్రితం పై కప్పు బెడ్డులను వేశారు. వాటిపైనుండే మోతాదుకు మించి వాహనాలు తిరగడంతో పూర్తిగా దెబ్బతిని పగిలిపోయాయి. దీంతో మురుగు నీరు అంతా రోడ్లపై పారుతూ ఈగలు, దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. ఇండ్ల నుంచి చెత్త కూడా సేకరించడం లేదని ఆ కాలనీవాసులు వాపోతున్నారు. ఎక్కడ పడితే అక్కడే చెత్త వేస్తుండడంతో పారిశుధ్యం లోపించిందని తెలిపారు. కాలనీలో సీసీరోడ్డుపై గుంతలు ఏర్పడి వాటిలో మురుగునీరు నిలుస్తోంది. వాహనాలు నడిచే సమయంలో మురుగు నీరు పాదచారులపై పడుతోందని కాలనీవాసులు వాపోతున్నారు. పక్షం రోజుల క్రితం గ్రామానికి రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి హాజరై గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపిన విషయం విధితమే. అయినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదు. సంవత్సరాలు గడుస్తున్నా.. మురికి కాలువల మరమ్మత్తులు, గ్రామంలో పారిశుధ్య నిర్వహణ చేపట్టడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు.

సమస్యలను పరిష్కరించాలి



గ్రామంలో డ్రయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. డ్రైనేజీ వ్యవస్థ పాడైపోవడంతో మురుగునీరు రోడ్లపై పారుతుంది. ఎస్సీ కాలనీలో సీసీరోడ్డుపై గుంతలు ఏర్పడి అందులో మురుగు నీరు నిలుస్తోంది. అదే రోడ్లపై వాహనాలు నడపడంతో మురుగు నీరు పాదాచారులపై పడుతోంది. సర్పంచ్ గాని, అధికారులు గానీ చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలి.

-కే చంద్రన్న, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి



3
నవతెలంగాణ
మెదక్
బుధవారం | 18 అక్టోబరు 2023 | www.navatelangana.com

అట్టహాసంగా ప్రీమియర్ లీగ్ కబడ్డీ పోటీలు



నవతెలంగాణ-కొల్చారం

మండలంలోని పైతర ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో కబడ్డీ ప్రీమియర్ లీగ్ సీజన్-2లో భాగంగా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు యాబన్నగారి రవితేజ రెడ్డి సహకారంతో కబడ్డీ పోటీలు మంగళవారం అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా యువ నాయకులు రవితేజ రెడ్డి మాట్లాడుతూ కీ. శే.యాబన్నగారి ఆగం రెడ్డి, చంద్రమ్మ దంపతుల జ్ఞాపకార్థం కబడ్డీ పోటీలను నిర్వహించారు. అదేవిధంగా క్రీడాకారుల భవిష్యత్ కోసం క్రీడలపై ఆసక్తి చూపేలా షెడ్యూల్ ఏర్పాటు చేసుకుని నిబద్ధత, క్రమశిక్షణతో కబడ్డీని సాధన చేస్తూ పోటీల్లో పాల్గొనాలని క్రీడాకారులకు సూచించారు. ఈ పోటీల్లో మొదటి రోజు 6 జట్లు పాల్గొనగా, ఈ పోటీలు 20వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు. చివరి రోజు ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించిన క్రీడాకారులకు మొదటి బహుమతి రూ.10వేలు, రెండవ బహుమతి రూ.5వేలతోపాటు గోల్డ్, సిల్వర్ మెడల్స్ అందజేస్తామన్నారు. అలాగే క్రీడలకు పూర్వవైభవం తీసుకొస్తామని, క్రీడాకారులను అన్ని విధాలా ప్రోత్సహించేందుకు ఈ పోటీలు ఎంతో దోహదపడతాయన్నారు.

రోడ్లపై వరిధాన్యాన్ని అరబెట్టొద్దు

- ఎస్సై ఆనంద్ గౌడ్



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

హవెలి ఘనపూర్ మండలంలోని రైతులకు, ప్రజలకు రోడ్లపై వరి ధాన్యాన్ని ఆరబెట్టవద్దని ఎస్ఐ ఆనంద్ గౌడ్ హెచ్చరించారు. పంటపొలాల వద్ద కోసిన వరి ధాన్యాన్ని అక్కడే అరబెట్టుకోవాలని లేదా కల్లాల్లో అరబెట్టుకోవాలని సూచించారు. రోడ్లపై వరి ధాన్యాన్ని అరబెట్టడం వలన చీకట్లో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. ప్రమాదాలు సంభవించి ప్రాణ నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నందున, రైతులు రోడ్లపై వరి ధాన్యాన్ని అరబెట్ట వద్దని హెచ్చరించారు. ప్రమాదం సంభవిస్తే వరి ధాన్యం రోడ్డుపై అరబెట్టిన రైతులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు, ప్రజలు తమకు సహకరించాలని ఎస్ఐ ఆనంద్ కోరారు.

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి సుడిగాలి పర్యటన



నవతెలంగాణ-వెల్దుర్తి

కాంగ్రెస్ పార్టీని గెలిపించండి మేనిఫెస్టోలో ఉన్న ఆరు గ్యారెంటీ పథకాలను కైవసం చేసుకోండి అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలో అందుగులపల్లి తండాలో శ్రీ జగదాంబ సేవాలాల్ మహారాజ్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సేవాలాల్ మాల ధరించిన భక్తులను ఆప్యాయతంగా పలకరించారు. మహారాష్ట్రకు బయలుదేరుతున్న స్వాములను జగదాంబ సేవాలాల్ కటాక్షం మెండుగా ఉండాలని ప్రార్థిస్తున్నానన్నారు. అనంతరం అక్కడ ఉన్న తండా వాసులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు పథకాలను అమలు చేసి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, అన్వేష్, పోతిరెడ్డి, పీఎస్‌సీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు యాదుల్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, కౌడిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దస్ సింగ్, పూల్ సింగ్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గాదేవి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి

- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కొల్చారం

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గా దేవి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్స న్ సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రంగంపేట, ఎనగండ్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి బోనాల ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున బోనాల ఊరేగింపులు నిర్వహిస్తూ శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల కాశీనాథ్, జెడ్పీటీసీ మేఘమాల సంతోష్, సర్పంచ్ బండి సుజాత రమేష్, డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ అరిగే రమేష్ కుమార్, ఎంపీటీసీ గోకని మాధవి రాజా గౌడ్, ఎనగండ్ల సర్పంచ్ వీరారెడ్డి, మాజీ ఎంపీపీ అరిగె రజిని, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిబాబా గౌడ్, తుక్కాపూర్ సర్పంచ్ మాదవి శ్రీశైలం కొమ్ముల రవీందర్ గౌడ్, ఉప్పరి సంగమేశ్వర్, సాయగౌడ్ పాల్గొన్నారు.

దుర్గామాతకు ప్రత్యేక పూజలు

- మాజీ సర్పంచ్ మన్నె విజయ భాస్కర్

నవతెలంగాణ-రేగోడు

దుర్గామాత నవరాత్రుల సంద ర్భంగా మండల కేంద్రంలో ప్రతిష్ఠిం చిన దుర్గామాతకు మంగళవారం మాజీ సర్పంచ్ మన్నె విజయ భాస్కర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఆలయ కమిటీ సభ్యులు. బిజిలి పురం చిన్న వీరప్ప, పెద్దిరప్ప సంగప్ప, రాచోటి సుభాష్, కండక్టర్ బిజిలిపురం శేఖర్, జర్నలిస్ట్ బిజిలిపురం చంద్రమోహన్, ఎంఈఓ కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్ బిజిలిపురం సిద్దప్ప, ఉప తహసీల్దార్ బిజిలిపురం ఆదర్శ్ కుమార్, ఏ ఈ బిజిలిపురం శ్రీకాంత్, గోరిగంటి శ్రీశైలం, గోపనపల్లి చంద్ర శేఖర్, గోరిగంటి వీరన్న, మాజీ ఉపసర్పంచ్ తూర్పు మానేయ, వెంకట సాయి బిన్నీ రైస్ మిల్ యజమాని శ్రీధర్ గుప్తా సెట్, నాగప్ప గారి దశరథం, కొలిశెల్మ చంద్రశేఖర్, వీరన్న అందోల్ సంగమేశ్వర్, బాన్సువాడ రాములు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో జగదంబ భవాని సేవాలాల్ మహారాజ్ దీక్షలు



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

మండల పరిధిలోని కొచ్చేరువు తండా గ్రామపంచాయతీ పరిధిలో గల గాజులవాయి తాండలో బం జారా గిరిజనులు జగదంబ భవాని సేవాలాల్ మహారాజ్ దీక్షలు చేపట్టారు. గిరిజనుల ఆరాధ్య దైవం జగదంబ భవాని మాత, సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ దీక్షలు భక్తిశ్రద్ధలతో భోగ్ బండార్, ప్రత్యేక పూజలతో, భజనలు చేశారు. నియమ నిబంధనలతో ఒక పూట భోజనం చేసి, మంగళవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి బంజారా సాంప్రదాయంలో బోనం సమర్పించారు. అనంతరం దీక్ష స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతి ఇంటి ముందు భోగ్ బండార్ పూజలు నిర్వహించారు. గిరిజన సంక్షేమ సంఘం మెదక్ నియోజకవర్గ అధ్యక్షులు శ్రీను నాయక్ మాట్లాడుతూ దీక్ష తీసుకోవడంతో ఆధ్యాత్మిక చింతన, మానసిక ప్రశాంతతతో పాటు గిరిజనుల్లో చైతన్యం వస్తుందన్నారు. ఇదంతా బంజారా గిరిజనుల ఆరోగ్య దైవం బాల బ్రహ్మచారి జగద్గురు శ్రీరామారావు మహారాజ్ కృషితోనే సాధ్యం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తారా బాయి జేమ్లా నాయక్, గిరిజన సంక్షేమ సంఘం మెదక్ నియోజకవర్గం అధ్యక్షు లు శ్రీను నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్, రమేష్ నాయక్, కుమార్ నాయక్, రంజిత్ నాయక్ తరుణ్ నా యక్, అంబ్రియా నాయక్, ప్రేమ్ నాయక్, సురేష్ నాయక్, ధీక్ష మహారాజులు భీల్య నాయక్, అరుణ్ నాయక్, నవీన్ నాయక్, ప్రవీణ్ నాయక్ పాల్గొన్నారు.

ఘనంగా రేణుక మాత అభిషేకం



నవతెలంగాణ-కొల్చారం

మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ 46వ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో సంగారెడ్డి పట్టణానికి చెందిన మాళవిక, సంపత్ దంపతులు ఎల్లమ్మ అభిషేక అలంకరణ కార్యక్రమం నిర్వహించగా ఆలయ అర్చకులు చల్లూరి కృష్ణ శర్మ, సాగరికల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా జరిపారు. ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో హాజరై అన్నదాన వితరణలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహ్మద్ గౌస్, సర్పంచ్ ఉమా రాజగౌడ్, చౌరిగారి నాగభూషణం, శ్రీధర్, అనిల్, రామకృష్ణ గౌడ్, దుర్గ ప్రసాద్ గౌడ్, కిరణ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, సుధాకర్ గౌడ్, శేఖర్, నేహా, శశిదేవీ, మేఘమాల, యాదగౌడ్, శేఖర్, పాపగౌడ్, అంజయ్య, శేఖర్, దశరథ, సాయి, ప్రవీణ్, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో మంగళవారం మంగిలిపల్లి బెస్త భూమయ్య అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ నరసింహారెడ్డి మృతుని దహన సంస్కారాలకు రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుమ్మల రమేష్, వార్డు మెంబర్ బొమ్మెన కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

అర్ధాంతరంగా నిలిచిన వరిగుంతం రోడ్డు పనులు

- రెండున్నర కిలోమీటర్ల రోడ్డుకు రూ.1.50 కోట్లు మంజూరు



నవతెలంగాణ-కొల్చారం

బీటీ రోడ్డు నిర్మాణం కోసం మెటల్ వేసి దాదాపు ఐదు నెలలు కావస్తున్నా నేటికీ బీటీ నిర్మాణం చేపట్టకపోవడంతో పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే పనులు నిలిచిపోయాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మెదక్-జోగిపేట ప్రధాన రహదారిని ఆనుకుని వరిగుంతం మీదుగా మండల కేంద్రం కొల్చారంకు వెళ్ళే రహదారి గతకొంత కాలంగా అస్తవ్యస్తంగా ఉన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే పనులు వెంటనే ప్రారంభించాలని గతంలోనే ఎమ్మెల్యే మదన్ రెడ్డి సహకారంతో రెండున్నర కిలోమీటర్ల మేర రోడ్డు పనులకు రూ.1.50 కోట్లు మంజూరు చేశారు. కాగా పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యపూరితంగా మార్గమధ్యలో పనులను వదిలేయడంతో నిత్యం మండల కేంద్రానికి వెళ్ళే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పనులు పూర్తిచేసే విషయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ఎవరూ చొరవ చూపకపోవడం, సదరు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఇందుకు కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని గతంలో ఎన్నోసార్లు ఆందోళనలు చేసినప్పటికీ మరమ్మత్తు పనులు ప్రారంభించినట్టే ప్రారంభించి మార్గమధ్యలో వదిలేయడమేంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల నేపథ్యంలో పెండింగ్ పనులను పూర్తిచేయకుంటే అధికార పార్టీకీ ఎదురు దెబ్బ తగిలే అవకాశం ఉందని పలువురు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని అసంపూర్తిగా ఉన్న బీటీ రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయించాలని పరిసర తండాల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

టాప్ గేరులో కారు
ఆచీతూచి అడుగులేస్తున్న హస్తం
వికసించని కమలం





నవతెలంగాణ-మెదక్

తెలంగాణా అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్డ్ వెలువడి పోలింగ్‌కు కౌంట్‌డౌన్ షురూ అయింది. ప్రధాన పార్టీలు గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తున్నాయి. ఈ నేపథ్యంలో కారు టాప్ గేర్‌లో దూసుకెళ్తుండగా, హస్తం పార్టీ ఆచీతూచి చేతులు కలుపుతుంది. కమలం పార్టీ సమయం దాటిపోతున్నా వికసించకపోవడంతో ఎన్నికల యుద్ధంలో రెండు పార్టీల పైనే చర్చ నడుస్తోంది. ఎన్నికలకు మరో 44 రోజులే ఉండటంతో ఆయా పార్టీల నేతలు వ్యూహాలు రచిస్తున్నారు.

జిల్లాలో మెదక్, నర్సాపూర్ రెండు నియోజకవర్గాలున్నాయి. నర్సాపూర్ బీఆర్ఎస్ టిక్కెట్‌ను పెండింగ్‌లో పెట్టగా మెదక్ నియోజకవర్గంలో కారు స్పీడు పెంచింది. ఆగస్టు 21న బీఆర్ఎస్ విడుదల చేసిన తొలి జాబితాలో మెదక్ సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేరును అధినేత కేసీఆర్ ప్రకటించారు. అభ్యర్థుల జాబితా విడుదల చేసిన తరువాత మెదక్‌లో నిర్వహించిన తొలి బహిరంగ సభలో సీఎం కేసీఆర్ పాల్గొని రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల గూర్చి ప్రసంగించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మ తన బిడ్డ అని సంబోధిస్తూ ఆమెను ఆశీర్వదించి ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించాలని, మెదక్‌ను మరింత అభివృద్ధి చేసే బాధ్యత మంత్రి హరీశ్ రావుకు అప్పగించడం జరిగిందని సీఎం కేసీఆర్ వెల్లడించారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడానికి 50 రోజుల ముందే బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితా విడుదల చేయడంతో పాటు మెదక్‌లో సీఎం బహిరంగ సభ, ఆత్మీయ సమ్మేళనాలు, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేపట్టి మిగితా పార్టీలతో పోలిస్తే బీఆర్ఎస్ నేతలు నిత్యం ప్రజలతో మమేకమై తమ ప్రచారాలను ముమ్మరం చేశారు. మంత్రి హరీశ్ రావు ప్రత్యేక చొరవ తీసుకొని మెదక్‌లో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. అసంతృప్తులను బుజ్జగిస్తూనే, ప్రతిపక్ష నేతలను నయానో బయానో నచ్చజెప్పి తమ పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కంటారెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మెదక్ పట్టణ కౌన్సిలర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మామిల్ల ఆంజనేయులుతో పాటు పలువురు బీజేపీ*, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ నెల 9న ఎన్నికల షెడ్యూల్డ్, నోటిఫికేషన్ విడుదల కాగా 15వ తేదీన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మెదక్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డికి బీఫామ్ అందజేయడంతో పాటు ఎన్నికల ఖర్చుల కోసం రూ. 40 లక్షల చెక్కును ఇవ్వడంతో ప్రచారంలో దూకుడు పెంచారు.

ఆచీతూచి చేతులు కలుపుతున్న కాంగ్రెస్

కాంగ్రెస్ పార్టీ ఆచీ తూచి అడుగులు వేస్తుంది. దశాబ్ద కాలంగా అధికారానికి దూరంగా ఉన్న హస్తం నేతలు ఈ సారి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజాదరణ ఉన్న బలమైన అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన వారం రోజులకు ఈ నెల 15న కాంగ్రెస్ అధిష్టానం అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. మెదక్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కుమారుడు మైనంపల్లి రోహిత్‌రావు పేరును ప్రకటించారు. మెదక్ నియోజకవర్గం చిన్నశంకరంపేట మండలం కొర్విపల్లికి చెందిన మైనంపల్లి హన్మంతరావు గతంలో మెదక్ ఎమ్మెల్యేగా పని చేసిన అనుభవానికి కాంగ్రెస్ క్యాడర్ తోడుకావడం కలిసొచ్చే అంశంగా మారింది. అన్ని మండలాల్లో తమకున్న పరిచయస్తులు, అభిమానులు, కాంగ్రెస్ నేతలను మైనంపల్లి అలర్ట్ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు సురేందర్ గౌడ్, న్యాయవాది జీవన్ రావు, రామాయంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగ నరేందర్, మాజీ కౌన్సిలర్ అనిల్, శేఖర్, సుప్రభాత రావు, ప్రభాకర్ రెడ్డి వంటి నేతలను సమన్వయం చేసుకుంటూ గెలుపే లక్ష్యంగా ప్రత్యర్థులను ఢీకొట్టేందుకు వ్యూహ ప్రతివ్యూహాలు రచిస్తున్నారు. కాంగ్రెస్ ఆత్మీయ సభలను ఏర్పాటు చేస్తూ కాంగ్రెస్ క్యాడర్ బలాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నారు. నియోజవర్గంలోని కీలకమైన నేతలను కలిసి తమకు సహకరించాలని కోరుతూ పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ఆరు నెలల నుంచే ఎమ్మెల్యే బరిలో నిలిచేందుకు నిర్ణయం తీసుకున్న రోహిత్ మెదక్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో సోషల్ సర్వీస్ పేరిట ప్రజలకు దగ్గరయ్యారు. మెదక్ జిల్లా కేంద్రంలోని పిల్లికోటల్ వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటుతో పాటు మాచవరం గ్రామంలో నివాసం ఉండేందుకు ఓ ఇంటిని అద్దెకు కూడా తీసుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా రోహిత్ రావును అధికారికంగా ప్రకటించడంతో ఈ నెల 16న నిజాంపేట మండలం నుంచి ప్రచారాన్ని ప్రారంభించారు. రోహిత్ కోసం బీఆర్ఎస్‌లో మెదక్ టిక్కెట్ ఆశించి భంగపడిన మైనంపల్లి హన్మంతరావు ఇటీవల బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలోకి కుమారుడు రోహిత్‌తో కలిసి పని చేరారు. ఈ పరిణామాలతో కాంగ్రెస్‌లో టిక్కెట్ ఆశించిన పలువురు సీనియర్ నేతలు అసంతృప్తికి గురై హస్తం వీడి గులాబీ గూటికి చేరారు. మెదక్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకత్వాన్ని కోల్పోవడం తో ఎన్నికల ప్రచారంపై కాస్త ప్రభావం పడే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

వికసించని కమలం

ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో రాజకీయ వేడి పుంజుకుంటుంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించి ప్రచారాన్ని సైతం ప్రారంభించినప్పటికి బీజేపీ అభ్యర్థులను తేల్చలేదు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య గట్టి పోటీ కొనసాగనుండగా మెదక్ బీజేపీ అభ్యర్థిని బట్టి నియోజకవర్గంలో ద్విముఖ పోరు ఉంటుందా! లేక త్రిముఖ పోరు ఉంటుందా! అనే అంచనా వేయవచ్చని రాజకీయ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. 2014, 2018 ఎన్నికల్లోనూ స్థానికులకే బీజేపీ టిక్కెట్‌ను కేటాయించగా బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. ఈ సారి ఎన్నికల బరిలో నిలిచేందుకు గత నాలుగైదు సంవత్సరాల నుంచే మెదక్ నియోజకవర్గానికి చెందిన నేతలు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మెదక్ మండలం ఖాజిపల్లి గ్రామానికి చెందిన హైకోర్టు సీనియర్ న్యాయవాది, బీజేపీ రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి రాజశేఖర్ పలు సేవా కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు అందుబాటులో ఉన్నారు. ఇటీవల బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన నిజాంపేట జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్‌తో పాటు పలువురు సీనియర్ నేతలు మెదక్ బీజేపీ టిక్కెట్‌ను ఆశిస్తున్నారు. ఎన్నికల సమ యం దగ్గర పడుతున్నప్పటికీ బీజేపీ టిక్కెట్లు కేటాయిం చకపోవడం, స్థానికంగా పార్టీలో గ్రూపు విభేదాలు ఉండటం వంటి పలు కారణాలతో క్షేత్ర స్థాయిలో బీజేపీ గ్రాఫ్ అమాంతంగా తగ్గిపోయిందనే వాదనలు వినిపిస్తున్నాయి.

వంద శాతం ఓటింగ్ లక్ష్యంగా ప్రచారం

- ఓటరు చైతన్య రథాన్ని ప్రారంభించిన కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ-మెదక్

జిల్లాలో వంద శాతం ఓటింగ్ లక్ష్యంగా ప్రచారం చేస్తున్నట్లు కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. మంగళవారం మెదక్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఓటరు చైతన్య రథంను కలెక్టర్ రాజర్షి షా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు నియోజకవర్గాల్లో ఓటరు చైతన్య రథం వంద శాతం ఓటింగ్ లక్ష్యంగా ప్రచారం చేస్తుందని తెలిపారు. 'నేను కచ్చితంగా ఓటు వేస్తాను' అనే నినాదంతో ప్రజలు ఓటింగ్‌లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఓటరు చైతన్య రథం జిల్లాలో 44 రోజుల వరకు ప్రధాన కూడళ్ళ, మార్కెట్స్, బస్ స్టాండ్‌లు, జాతరలు, షాపింగ్ మాల్స్, కాలనీలు, తండాల్లో ప్రచారం చేస్తుందన్నారు. తెలంగాణ సాంస్కృతిక శాఖ కళాకారుల ఆటపాటలతో ప్రజలకు చైతన్యం కల్గించాలని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎన్నిక అధికారి, అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, రమేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, డిపిఆర్వో ఏడుకొండలు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా రైతులకు రుతిక ఇన్నోవేషన్ శిక్షణ



నవతెలంగాణ-చేగుంట

మండలంలోని బోనాల గ్రామం రైతు వేదికలో సెహగల్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వారు పది గ్రామాల నుంచి 30 మంది మహిళ రైతులకు రుతిక ఇన్నోవేషన్ వారిచే శిక్షణ కార్యక్రమం మంగళవారం రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రుతిక ఇన్నోవేషన్ సీఈఓ ఇంద్ర రెడ్డి మాట్లాడుతూ తేనె ఉత్పత్తి రైతు స్థాయిలో ఏవిధంగా తయారు చేసుకోవాలో ప్రయోగాత్మకంగా మహిళా రైతులకు వివరించారు. ఇవి పంటల్లో పరంపరాగ సంపర్కానికి దోహదం చేస్తూ దిగుబడులు పెరిగేలా చేస్తాయని, తేనెటీగలు ఉన్న క్షేత్రం పంట దిగుబడులు పెరుగుతాయని, తేనెతో రకరకాల పదార్థాలు తయారు చేయవచ్చని, తేనె తీసిన తర్వాత ఉన్న మైనంతో క్రొవ్వొత్తులు సబ్బులు తయారు చేయవచ్చని, తేనెటీగలను రక్షించాలన్నారు. రైతులు ముందుకొచ్చి రైతు స్థాయిలో తేనె తయారీకి తోడ్పాడాలని వివరించారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల మహిళా రైతులు సెహగల్ ఫౌండేషన్ ప్రతినిధులు యస్ మారుతి, అసిస్టెంట్ ప్రోగ్రాం లీడ్, ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రావణ్, విజయ్‌లు పాల్గొన్నారు.

రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాల కవాతు



నవతెలంగాణ-చేగుంట

మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాల కవాతు కార్యక్రమం మెదక్ రోడ్డు నుంచి బస్టాండ్ వరకు, అలాగే రామాయంపేట్ రోడ్డు గ్యాస్ గోదాం వరకు కవాతు నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికలు కోడ్ ఉన్నందున సాయంత్రం చేగుంట పట్టణంలో హకీంపేట బెటాలియన్ 99డీ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. చేగుంట పట్టణ ప్రాంతంలో శాసనసభ ఎన్నికలు ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ బలగాల కవాతులో అసిస్టెంట్ కమాండర్ సుశాంత్ కుమార్, ఇద్దరు ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ కమాండర్, ఎనిమిది మంది సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ కమాండర్, 60 మంది సిబ్బంది తోపాటు, రామాయంపేట సీఐ లక్ష్మీ బాబు, మెదక్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్, లైజనింగ్ ఆఫీసర్ మల్లయ్య, జిల్లా లైజనింగ్ ఆఫీసర్, హరీష్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ చేగుంట తమ సిబ్బందితో కలిసి కవాతునిర్వహించారు.

నందిగామలో పోలింగ్ బూత్‌లను పరిశీలించిన కలెక్టర్





నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నందిగామ గ్రామంలోని పాఠశాల పోలింగ్ బూత్‌ను జిల్లా కలెక్టర్ రాజార్సి పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 9న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున నాటి నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందన్నారు. మొత్తం నియోజకవర్గంలో 764 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెండవ కాంసెన్సీలో 579 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ స్టేషన్లో కరెంటు, డ్రింకింగ్ వాటర్ సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పంచాయతీరాజ్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి ఎన్నికలు సజావుగా జరిగేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ ఆర్‌డిఓ మండలస్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. నందిగామలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ స్టేషన్లను పరిశీలించామన్నారు. జిల్లా పంచాయతీ నోడల్ అధికారిని నియమించామన్నారు. ఎన్నికలు నవంబర్ 30న జరుగుతాయని, ఎన్నికల సిబ్బంది ఒకరోజు ముందు వచ్చి ఉండటానికి అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. ఇంకా ఓటర్‌గా నమోదు చేసుకోని వారు ఆన్‌లైన్‌లోగాని, బీఎల్ఓ వద్దగాని దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 31 వరకు ఓటర్‌గా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. నవంబర్ 30న ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అన్నారు. ఈ ఎన్నికల విషయంలో ఏమైనా ఫిర్యాదుంటే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు ఎన్నికలు సజావుగా జరగాలని రాజకీయ పార్టీల అభ్యర్థులు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేసీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో అంబదాసు రాజేశ్వర్, నిజాంపేట తహసిల్దార్ సురేష్ కుమార్, స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, కానిస్టేబుల్ వేణుగోపాల్, ఎంపీడీవో జగదీశ్వర్, ఎంపీవో రాజేందర్, ఆర్ఐ గంగాధర్ గౌడ్, డీఈ పాండురంగారెడ్డి, ఏఈ శరత్, గ్రామ కార్యదర్శి హరీఫ్ హుస్సేన్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీకాంత్, నందిగామ సర్పంచ్ లద్దప్రీతి రాజగోపాల్, ఎంపీటీసీ సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆడబిడ్డగా ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి





నవతెలంగాణ-మెదక్

ఎన్నికల్లో అవకాశవాదులకు అవకాశం ఇవ్వకుండా ఆడబిడ్డగా ఆదరించి మరోసారి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో హవేలిఘనపూర్ మండల పరిధిలోని ముత్తాయిపల్లి, నాగారం, చిన్నశంకరంపేట మండల పరిధిలోని అంబాజీపేట గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు 300 మంది ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో మెదక్ ఎమ్మెల్యేగా పనిచేసిన వారు పదవికాలంలో కూడా నియోజకవర్గాన్ని గాలికి వదిలేశారని ఆరోపించారు. 13 ఏళ్ల పాటు నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలు తెలుసుకోకుండా ఎన్నికలు రాగానే కొడుకును తీసుకువస్తున్నట్లు ప్రకటించినట్లు తెలిపారు. నియోజకవర్గ స్థితిగతులు తెలవని వారికి ఓటు వేస్తే నష్టపోతామన్నారు. అభివృద్ధి, ప్రజాసంక్షేమానికి సమప్రాధాన్యతనిస్తున్న సీఎం కేసీఆర్ మరోసారి అధికారంలోకి వస్తే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. గతంలో బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలనే కాకుండా ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్య రంగాలకు ప్రాధాన్యతనిస్తుందని, అందులో భాగంగా రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ప్రతి జిల్లాకు వైద్య కళాశాలను మంజూరు చేస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద రూ. 2 లక్షల వరకు ప్రభుత్వం ఉచితంగా వైద్యం అందిస్తుందని, మరోసారి అధికారంలోకి వస్తే రూ.15 లక్షల వరకు వైద్య సేవలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఇతర పార్టీల నుంచి చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని, కొత్త, పాత అని తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పార్టీ కోసం పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ తిరుపతి రెడ్డి, హవేలిఘనపూర్ ఎంపీపీ నారాయణరెడ్డి, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, హవేలీఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ లావాదేవిలపై అప్రమత్తంగా ఉండాలి

- టీజీబీ మేనేజర్ అనిల్ కుమార్ సూచన



నవతెలంగాణ-బెజ్జంకి

బ్యాంక్ లావాదేవిలపై అప్రమత్తంగా ఉండాలని టీజీబీ మేనేజర్ అనిల్ కుమార్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అవరణలో సైబర్ నేరాలు, ప్రమాధ భీమా పాలసీలపై కళాకారులు కళజాత ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనిల్‌కుమార్ ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ అధునిక సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా అందుబాటులోకి రావడంతో సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోందని, ఖాతాదారులు తమ బ్యాంక్ లావాదేవిలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డీజీటల్ లావాదేవిలతో పాటు వ్యాపార, పంట, రుణాలు, ఫిక్స్‌డ్, రికరింగ్ డిపాజిట్ల సదుపాయాలు టీజీబీ బ్యాంక్‌లో అందుబాటులో ఉన్నాయని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంక్ సిబ్బంది సముద్రాల రాజు, ఖాతాదారులు రైతులు హజరయ్యారు.

నేషనల్ క్యాంప్ కేడెట్లకు వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ బాలుర హబ్‌లో జరుగుతున్న యన్‌సీసీ స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపులో సంక్షిప్త ప్రసంగ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. దేశ నిర్మాణంలో యువత పాత్ర అనే నేటి సమాజంపై సామాజిక మాధ్యమాల ప్రభావం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు క్యాంప్ కమాండ్ కల్నల్ సునీల్ అబ్రహం తెలిపారు. క్వార్టర్ ఫైనల్ వాలీ బాల్ పోటీలు రాజస్థాన్, మహారాష్ట్ర. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు జరిగినట్లు పేర్కొన్నారు. సెమీఫైనల్ వాలీబాల్ పోటీలకు రాజస్థాన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ డైరెక్టరేట్‌లు ఎంపికైనట్లు క్యాంపు క్రీడా అధికారి లెఫ్టినెంట్ కల్నల్ రాకేష్ జైశ్వాల్ తెలిపారు. యోగా కార్యక్రమంలో 500 మంది సంయుక్త శిక్షణా శిబిర కేడెట్లు, 100 మంది ప్రత్యేక నేషనల్ కేడెట్లు పాల్గొన్నట్లు డిప్యూటీ కమ్మండంట్ కల్నల్ పీ యస్ నందా తెలిపారు.

ప్రగతి డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు



నవతెలంగాణ-గజ్వేల్

స్థానిక ప్రగతి డిగ్రీ కళాశాలలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకలో విద్యార్థులు బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూరా లయబద్ధంగా పాటలకు తగ్గట్టుగా నృత్యాలతో బతుకమ్మ ఆడారు. కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రం మాట్లాడుతూ విద్యార్థులు మన సాంస్కృతిక వైభవాన్ని, మన సాంప్రదాయాల పట్ల అవగాహనను పెంపొందించుకుని భవిష్యత్తు తరాలకు అందించాలని బతుకమ్మ పండుగ విశేషాలను వివరించారు. ఈ వేడుకలలో అధ్యాపకులు జలపతి, భాస్కర్, ప్రవీణ్ విజయ్ పాల్గొన్నారు.

గ్రామాలను సందర్శించిన డీఎల్‌పీఓ



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

మండలంలోని పోతారు ఎస్, మీర్జాపూర్, వంగరామయ్యపల్లి, బల్లునాయక్ తండాలలో మంగళవారం డీఎల్‌పీఓ వీరభద్రరావు సందర్శించారు. డంపింగ్‌సెడ్, నర్సరీలను పరిశీలించారు. పోతారం ఎస్ గ్రామంలోని నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఇంటిపన్ను, నల్ల బిల్లులను పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బత్తిని సాయిలు, వంగ విజయలక్ష్మి, తరాల లత మహేందర్, పంచాయతీ కార్యదర్శులు ఎల్లయ్య, జ్యోతి, శారద తదితరులు పాల్గొన్నారు.

చేసే పనులపై పూర్తి అవగాహన ఉండాలి

- ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఎన్నికల ఏర్పాట్లలో సిబ్బందికి కేటాయించిన విధుల పట్ల పూర్తిగా అవగాహన ఉండాలని, పనులు ఎల్లప్పుడూ అప్రమత్తతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ సూచించారు. తెలంగాణ శాసనసభ సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో పర్యటించారు. ఆర్డీఓ బెన్ షాలం, తహసీల్దార్ రవిందర్‌రెడ్డి కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. ఇటీవలే ప్రారంభించిన హుస్నాబాద్ సమీకృత కార్యాలయాన్ని, ఐఓసి కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఐఓసీలోకి అన్ని శాఖలు మారడానికి కొంత సమయం పడుతుందని ఆర్డిఓ కలెక్టర్‌కి తెలిపారు. అయినప్పటికీ ఐఓసీలో వ్యవసాయ ఎడిఎ, ఆర్ అండ్ బీ, డీఈ చాంబర్లు ఇంకా ఐఓసీకి ఎందుకు రాలేదని ఆయా శాఖల అధికారులతో మాట్లాడి వీలైనంత తొందరగా శాఖలను ఐఓసికు షిఫ్ట్ చేయాలని ఆదేశించారు. వాటర్, ఎలక్ట్రిసిటీ, ఇంటర్నెట్ సౌకర్యం గూర్చి అడిగి తెలుసుకున్నారు. రికార్డులు, ఫైల్‌లు కింద పెట్టకుండా ర్యాక్ లాంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఏర్పాటు చేసిన ఎలక్షన్ సెల్, ఎంసిసి రిపోర్టింగ్ సెల్ కంప్యూటర్‌లో ఓటర్ల వివరాలను స్వయంగా చుశారు. ఆర్ఓ చాంబర్‌లో అధికారులకు ఎన్నికల ప్రక్రియ గురించి వివరించారు. కంట్రోల్ రూమ్, అసిస్టెంట్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్, ఎక్స్పెండీచర్ అకౌంటింగ్ టీం, వీడియో వ్యూవింగ్ టీం, స్వీప్ ఐ ఓట్ పర్ ష్యూర్ మాడల్‌లను పరిశీలించారు. రి చెక్ యువర్ ఓట్ క్యూఆర్ కోడ్‌లో స్వయంగా ఫోన్ ద్వారా స్కాన్ చేసి యాప్ అందించే వివరాలను తెలుసుకున్నారు. అనంతరం తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఎలక్షన్ స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లను పరిశీలించారు. ఎలక్షన్ మిషన్‌లు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ లోపల ఎలక్ట్రిసిటీ కనెక్షన్ పకడ్బందీగా చేయ్యాలన్నారు. మైదానంలో ముల్లపోదలు, రాళ్ళు రప్పలు, మొరం మొత్తం చదును చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సీసీ టీవీ ఫుటేజ్ టీవీలను హార్డ్ డిస్క్ స్టోరేజ్ కెపాసిటీ ఎక్కువ మొత్తంలో డాటా భద్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కమిషనింగ్ గది, రిజర్వ్ స్ట్రాంగ్ రూమ్, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్‌రూమ్, మెటీరియల్ రూమ్‌లను పరిశీలించారు. టాయిలెట్స్ ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఈవీఎంలు రాగానే పవర్ సప్లైకు ఎలాంటి ఆటంకాలు రాకుండా జనరేటర్ అందుబాటులో ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. పోలీస్ అధికారులతో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ ఆదేశించారు.





కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం

- పార్టీ సీనియర్ నాయకులు గుంటక శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయం ఖాయమని గుంటుక శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. గజ్వేల్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి నర్సారెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని ఐక్యమత్యంగా పనిచేస్తూ సీఎం కేసీఆర్‌పై పోటీ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. నిర్వాసితులకు రావాల్సిన నష్టపరిహారం పూర్తిగా రాలేదన్నారు. దీంతో బీఆర్ఎస్‌పై ప్రజావ్యతిరేకత ఉందన్నారు.

ఎంపీ కృషితోనే అభివృద్ధిలో ముందంజ



నవతెలంగాణ-దుబ్బాక

మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక కృషితోనే అభివృద్ధిలో దుబ్బాక ముందంజలో నిలిచిందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, అచ్చుమాయిపల్లి ఉపసర్పంచ్ పర్స దేవరాజ్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం దుబ్బాకలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీస్సులు ఎంపి ప్రభాకర్ రెడ్డిపై మెండుగా ఉన్నాయన్నారు. కోట్ల రూపాయల నిధులను తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. కేంద్ర నిధులను తెచ్చి దుబ్బాకను అభివృద్ధి చేస్తానని మోసపూరిత హామీలతో గెలిచిన ఎమ్మెల్యే రఘునందన్ రావు ఈ మూడేళ్లలో కేంద్రం నుంచి రూపాయి తెచ్చింది లేదని విమర్శించారు. కొత్త ప్రభాకర్ రెడ్డితోనే దుబ్బాక అభివృద్ధి సాధ్యమని, కారు గుర్తుకు ఓటు వేసి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-మద్దూరు

జనగామ జిల్లాకేంద్రంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి దూల్మిట్ట, మద్దూరు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మంద యాదగిరి, మేక సంతోష్ కుమార్‌లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయం సాధించడం ఖాయమని, ప్రజా ఆశీర్వాద సభ విజయవంతమే దీనికి ఉదాహరణ అని పేర్కొన్నారు.

సద్దుల బతుకమ్మ నిమజ్జనంకు ఏర్పాట్లు



నవతెలంగాణ-నంగునూరు

మండల కేంద్రమైన నంగునూరులో ఈ నెల 22న జరిగే సద్దుల బతుకమ్మ పండుగకు ఏర్పాట్లు చేస్తున్నారు. బతుకమ్మల నిమజ్జనం కోసం నల్ల పోచమ్మ రోడ్డులో గల కల్వర్టు దగ్గర మంగళవారం పనులు చేపట్టారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు సర్పంచ్ చౌడుచెర్ల మమతా జయపాల్ రెడ్డి తెలిపారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నీటిలో గల పిచ్చి మొక్కలను తొలగిస్తున్నారని, అదేవిధంగా విద్యుత్ లైట్లు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షులు చౌడుచెర్ల జయపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంక్ అకౌంటుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి



నవతెలంగాణ-బెజ్జంకి

బ్యాంక్ అకౌంటుకు ఆధార్‌తో పాటు మొబైల్ నంబర్ అనుసంధానం తప్పనిసరని ఆత్మ అధికారి సాయి చరణ్ అన్నారు. సీసీఐ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో పత్తిని విక్రయించే రైతులు తమ బ్యాంక్ అకౌంటుకు ఆధార్‌తో పాటు మొబైల్ నంబర్ అనుసంధానం లేకపోతే నగదు బదిలీ చేయడంలో సమస్యలు తలెత్తుతాయన్నారు. రైతులు మీ సేవా కేంద్రాల్లో అనుసంధానం చేసుకోవాలని సాయి చరణ్ తెలిపారు.

సీఎం కేసీఆర్ సభకు తరలిన నాయకులు



నవతెలంగాణ-నంగునూరు

సీఎం కేసీఆర్ సిద్దిపేటలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు మంగళవారం తరళివెళ్లారు. నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తన్నీరు హరీష్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలనే సంకల్పంతో మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులను పెద్ద ఎత్తున తరలించారు. బస్సులు, డీసీఎంలు, ఆటోలు తదితర వాహనాల్లో తరళివెళ్లారు.

సీఎం సిద్దిపేటకు ప్రభుత్వ యూనివర్సిటి ప్రకటించాలి



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేటలో ప్రభుత్వ యూనివర్సిటి ఏర్పాటు చేయాలని సీనియర్ న్యాయవాది ఎ.బాబురావు డిమాండ్ చేశారు. మంగళవారం సిద్దిపేట ప్రభుత్వ యూనివర్సిటి సాధనోద్యమ కమిటీ అధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాది బాబురావు, పీ.డీ.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి శ్రీకాంత్ మాట్లాడుతూ సిద్దిపేట ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన ప్రభుత్వ యూనివర్సిటి స్వరాష్ట్రంలో కూడా నెలకొల్పకపోవడం బాధాకరమన్నారు. సిద్దిపేటలో ప్రతి సంవత్సరం ఐదు వేల పైచిలుకు విద్యార్థులు డిగ్రీలను పూర్తి చేస్తున్నారని, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, జనగాం, యాదాద్రి, సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాలకు కేంద్ర బిందువుగా ఉందన్నారు. ఇప్పటికే ఈ జిల్లాల విద్యార్థులు డిగ్రీ, పిజిలు ఇక్కడే చేస్తున్నారని, ప్రభుత్వ యూనివర్సిటీ నెలకొల్పడం వల్ల చుట్టూ పక్కల జిల్లాల వారందరూ ఉన్నత విద్యావంతులుగా తయారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జెగ్గు మల్లారెడ్డి, పివైఎల్ జిల్లా అధ్యక్షుడు అనిల్, పీ.డీ.ఎస్.యు పట్టణ కార్యదర్శి హిమవంత్, ట్రస్మా నాయకుడు సంతోష్, న్యాయవాదులు కొంపెల్లి విజయ్ కుమార్, బైరి ప్రవీణ్, ఐరేని రాజ్ కుమార్, పునెందర్, శివ, పీడీఎస్.యు నాయకులు వంశీ, తిరుపతి, ఉదయ్ పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

తెలంగాణరాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి.లక్ష్మి కాంతారావు సరోజినీ దేవి దంపతులు, హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ డాక్టర్.షమిత దంపతులు విశాఖపట్నంలోని శ్రీ శారదా పీఠాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం విశాఖ శారద పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర మహా స్వామి వారి, ఉత్తర పీఠాధిపతి శ్రీస్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారిని దర్శించుకొని వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం శ్రీ రాజశ్యామల అమ్మవారిని దర్శించుకుని శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని పండితుల మంత్ర పఠనం మధ్య ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కెప్టెన్, సతీష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, మంచి పంటలు పండాలని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని కోరుకున్నారు. అత్యంత పవిత్రమైన శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ శారదా పీఠాన్ని సందర్శించడం అలాగే అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపొంది ముఖ్యమంత్రిగా కేసీఆర్ హ్యాట్రిక్ సాధించాలని, హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు, రైతులు సుభిక్షంగా పాడిపంటలతో విరజిల్లాలని, అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కోరుకున్నట్లు తెలిపారు.

అధిక సాంద్రత పత్తి సాగులో క్షేత్ర ప్రదర్శన



నవతెలంగాణ-మర్కుక్

అధిక సాంద్రత పద్ధతిలోలో పత్తి సాగు చేయడం వలన దిగుబడులు గణనీయంగా పెరుగుతున్నాయని భారత దేశ పత్తి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డా. రాజా సూచించారు. ఈ పద్ధతి ద్వారా మండలంలోని చేబర్తి గ్రామంలో సాగు అశోక్ పొలంలో క్షేత్ర ప్రదర్శనలో భాగంగా మర్కుక్ మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డితో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పెరుగుతున్న కూలీల కొరత అధిగమించాలంటే విత్తనం విత్తినప్పటి నుంచి పత్తి తీసేవరకు యాంత్రీకరణ కావలసిన అవసరం ఉందన్నారు. ఈ పద్ధతిలోని వంగడాలు పంట కాలం తక్కువగా ఉండటంతో కాయలు పూత తొందరగా 20 నుంచి 30 వరకు వస్తాయన్నారు. మొక్కలు ఏపుగా పెరగకుండా మేపిక్వాట్ క్లోరైడ్ అనే మందును పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఎకరాకు 50 కేజీల యూరియా 25 కిలోల పోటాష్ ఎరువులను వేసుకోవాలన్నారు. కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ రవి కుమార్, ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఈ పద్ధతిలో పురుగుల యాజమాన్యం తప్పనిసరిగా చేపట్టాలని బెట్ట పరిస్థితులలో నీటిలో కరిగే ఎరువులను పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాశి కంపెనీ ప్రతినిధులు మనోజ్, బలరాం గ్రోమోర్ ప్రతినిధులు, వ్యవసాయ విస్తరణ అధికారి రజినీ కాంత్, రైతులు ,తదితరులున్నారు.

త్వరలోనే ఇందిరమ్మ రాజ్యం...ముత్యంరెడ్డి పాలన

- గుడిసెలు లేని దుబ్బాకే తన ధ్యేయం
- చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-దుబ్బాక

త్వరలోనే రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం దుబ్బాకలో ముత్యంరెడ్డి పాలన వస్తుందని గుడిసెలు లేని దుబ్బాకే తన లక్ష్యమని దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆయన నిర్వహిస్తున్న దుబ్బాక ఆత్మగౌరవ-యాత్ర 105 వ రోజులో భాగంగా మంగళవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీల్లో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తొమ్మిదేళ్లుగా కేసీఆర్ సర్కార్ మహిళలను మోసం చేసిందన్నారు. డ్వాక్రా, మహిళా సంఘాల భవనాలు, పావలా వడ్డీ రుణాలు అందించి మహిళాభ్యున్నతికి కృషి చేసింది కాంగ్రెస్ సర్కారేనన్నారు. సుమారు 50 మంది మహిళలు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్,కాంగ్రెస్ దుబ్బాక మున్సిపల్, మండలాధ్యక్షులు నర్మెట ఏసురెడ్డి, కొంగరి రవి,శ్రీరామ్ నరేందర్, ఆకుల భరత్, అనంతుల శ్రీనివాస్, మంద శ్రీనివాస్, పలువురు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జయంతి వేడుకలు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

మాజీ ఎమ్మెల్యే దేశిని చిన్న మల్లయ్య 92వ జయంతి వేడుకలను మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీసీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ ప్రాంత చిరకాల వాంఛ అయిన వరద కాలువ కొరకు కొట్లాడిన గొప్ప వ్యక్తి దేశిని చిన్న మల్లయ్య అన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు, దళితులకు నిరుపేదలకు వ్యవసాయం కొరకు అసైన్డ్ భూముల కేటాయింపు, ఇంకా ఎన్నో సమస్యలపై నిరంతరం కృషి చేసిన నిస్వార్థపరుడు, నీతివంతమైన రాజకీయాలకు ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బోలిసిటీ శివయ్య ,బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్, గట్టు వెంకన్న, పచ్చిమట్ల శ్రీనివాస్, గాదాసు రాంప్రసాద్, పోలోజ్ రాజేందర్ , పూదరి రామస్వామి, బండారి రామస్వామి, మైదం శెట్టి వీరన్న, బిక్య నాయక్, సొల్లు రాజమల్లు, పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

యువతను నిరుద్యోగులుగా మార్చిన ఘనత బీజేపీ, బీఆర్ఎస్‌లదే

- కాంగ్రెస్‌తోనే యువతకు భరోసా
- చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

పదేళ్లలో బీజేపీ, బీఆర్ఎస్ పాలనలో యువతను నిరుద్యోగులుగా మార్చారని, కాంగ్రెస్‌తోనే యువతకు భరోసా లభించనుందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం గంభీర్‌పూర్ గ్రామంలో 30 మంది యువత బీఆర్ఎస్, బీజేపీలకు రాజీనామా చేసి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ దొందు దొందేనన్నారు. పదేళ్ల పాలనలో రెండు ప్రభుత్వాలు యువతకు ఉద్యోగావకాశాలు లేకుండా చేసి పబ్బం గడిపారని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ ఉద్యోగ నోటిఫికేషన్ వేసి నిరుద్యోగులకు ఊరట లభించనుందన్నారు. దుబ్బాక గడ్డపై ఈసారి కాంగ్రెస్ జెండా ఎగురవేసి భారీ మెజార్టీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మండల అధ్యక్షుడు కొంగరి రవి, పట్టణ అధ్యక్షులు నర్మేట ఏసు రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మిద్దె ప్రసాద్, దుబ్బాక మున్సిపాలిటీ యూత్ అధ్యక్షులు మాస్టర్ శ్రీకాంత్ ఉన్నారు.


కేసీఆర్ విజయానికి కృషి చేద్దాం



నవతెలంగాణ-దుబ్బాక: వచ్చే ఎన్నికల్లో మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి విజయానికి కృషి చేద్దామని బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుండెల్లి ఎల్లారెడ్డి అన్నారు. ఈసారి దుబ్బాక గడ్డపై ఎగిరేది గులాబీ జెండాయేనని స్పష్టం చేశారు. మంగళవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని 12 వ వార్డులో 100 ఓట్లకు ఒకరిని ఇన్‌చార్జిని నియమించారు. బీఆర్ఎస్ శ్రేణులు సైనికుల వలె కష్టపడి కేపిఆర్ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ 12వ వార్డు అధ్యక్షులు తుమ్మశేఖర్, సీనియర్ నాయకులు బండిరాజు, కొత్త కిషన్‌రెడ్డి, బట్టు ఎల్లం, పర్సస్వామి, తొట్ల శ్రీను, తొట్ల మల్లేష్, బోయిన మల్లేష్, పర్స నర్సింలు, ముచ్చర్ల అఖిల్, నక్క స్వామి, నక్క బాల్ లింగం, బండి సాయి, బాషా పలువురున్నారు.

మూడోసారి కేసీఆర్ విజయాన్ని ఎవరు ఆపలేరు

- నాచారం ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ విజయాన్ని ఎవరు ఆపలేరని నాచారం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి అన్నారు. మంగళవారం గజ్వేల్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పగటి కలలు కంటున్నారని, గజ్వేల్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేపట్టి దేశంలోనే గజ్వేల్ అభివృద్ధి ప్రత్యేకత చాటుకుందన్నారు. ముదిరాజ్‌జాతి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మద్దతుగా నిలుస్తుందన్నారు. పట్టణంలో ముదిరాజ్ భవనం అసెంబ్లీ భవనాన్ని తలపిస్తుందన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు డిపాజిట్లు వచ్చే పరిస్థితి లేదన్నారు. అన్ని సామాజిక వర్గాలకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు పెద్దపీట వేశారని ఆయన గుర్తు చేశారు.


సమాజ సేవకోసం పవనపుత్ర యువజన సంఘం



నవతెలంగాణ-బెజ్జంకి

గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యంతో పాటు కుల, మత, వర్గ విభేదాలు లేకుండా ఎల్లవేళల సమసమాజ సేవకోసం పవనపుత్ర యువజన సంఘం నిర్మాణం చేసుకున్నామని సభ్యులు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని గూడెం గ్రామంలో పవనపుత్ర యువజన సంఘం నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు, గౌరవాధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారిగా దొంతి హరీశ్, యాలాల పర్శరాములు, బీమ్ రెడ్డి అమరేందర్ రెడ్డి, యాలాల శివ కుమార్, సందవేని వెంకటేశ్‌లను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా నియామకమైన ప్రధాన కార్యవర్గాన్ని సభ్యులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

దుర్గామాతను దర్శించుకున్న ఉప సర్పంచ్



నవతెలంగాణ-మర్కుక్

దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రమైన రంగనాయక స్వామి దేవాలయంలో నెలకొల్పిన దుర్గా మాత దేవి సోమవారం రాత్రి గాయత్రి దేవత రూపంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మర్కుక్ ఉపసర్పంచ్ మొర్సు భారతమ్మ సత్యనారయణరెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం తీర్థం ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొర్సు జయంతి శ్రీనివాస్ రెడ్డి, మొర్సు అఖిల శ్రీధర్ రెడ్డి, విద్యా సాగర్ రెడ్డి, హరికాంత్ రెడ్డి, సిదార్థ్ రెడ్డి, పురోహితులు కార్తీక్ శర్మ, శశి పంతులు తదితరులున్నారు.

నూతన కాంగ్రెస్ ముఖ్య కార్యదర్శుల నియామకం



నవతెలంగాణ-బెజ్జంకి

కాంగ్రెస్‌పార్టీ నూతన మండల ముఖ్య కార్యదర్శులుగా మండల పరిధిలోని పోతారం, కల్లెపల్లి గ్రామాలకు చెందిన లింగాల లక్ష్మణ్, చెలుకల నరేందర్ రెడ్డిలను నియమించినట్లు రెండో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు చెప్యాల శ్రీనివాస్ గౌడ్, నాయకులు మైల ప్రభాకర్, చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, రొడ్డ మల్లేశం, గూడెల్లి శ్రీకాంత్, మంకాల ప్రవీన్, మానాల రవి, దోనే వెంకటేశ్వర్ రావులతో కలిసి నూతన ప్రధాన కార్యదర్శులకు ఒగ్గు దామోదర్ నియామక పత్రము అందజేశారు. ఈ కార్యక్రమంలో మెట్ట నాగారాజు, మచ్చ కుమార్, రవి నవీన్ పాల్గొన్నారు.

నవ ధాన్యాలతో దుర్గాదేవి చిత్రాన్ని గీసిన రామరాజు

నవతెలంగాణ-గజ్వేల్

దుర్గాదేవి శరన్నవరాత్రులను పురస్కరించుకుని భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు నవధాన్యాలతో దుర్గాదేవి ప్రతిరూప చిత్రాన్ని 5 రోజులు శ్రమించి అత్యద్భుతంగా చిత్రించి మంగళవారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి తన భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అమ్మవారి చిత్రాన్ని కొత్తరకంగా చిత్రీస్తుంటానని తెలిపారు. దుర్గాదేవి నవరాత్రులు భక్తులు భక్తి శ్రద్ధలతో మాల ధరించి అమ్మను మనసారా కొలుచుకుంటారన్నారు. మహిలందరు కూడా అమ్మ వారికి ఒడిబియ్యాన్ని సమర్పించుకుంటారని, భక్తుల సందర్శనార్థం ఈ చిత్రాన్ని రామకోటి కార్యాలయంలో 9 రోజుల పాటు ఉంచనున్నామన్నారు.

అబద్ధ ప్రచారాలను ఎమ్మెల్యే మానుకోవాలి



నవతెలంగాణ- రాయపోల్

ఎమ్మెల్యే రఘునందన్ రావు అబద్ధ ప్రచారాలు మానుకోవాలని బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తుప్పతి యాదయ్య అన్నారు. రాయపోల్ మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన కొంతమంది బీజేపీలో చేరగా వారు బీఆర్ఎస్ పార్టీ నుంచి చేరడం జరిగిందని ఎమ్మెల్యే అసత్య ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. బీజేపీ కండువా కప్పి పార్టీలకు ఆహ్వానించిన వారు బీజేపీ కార్యకర్తలేనని, బీజేపీ పార్టీలో ఉన్న వారిని మళ్లీబీజేపీ పార్టీలో చేర్చుకొని, బీఆర్ఎస్ పార్టీ వార్డ్ సభ్యులు, మాజీ ఉప సర్పంచ్ బీజేపీలో చేరారని చేస్తున్న తప్పుడు ప్రచారం మానుకోవాలన్నారు. గతంలో కూడా దుబ్బాకలో ఎన్నో అబద్ధాలు, ఎన్నో హామీలను ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిచిన రఘునందరావ్ ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. దుబ్బాకలో కొత్త ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని పేర్కొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మకండి

- తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో పలు పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ప్రతాప్ రెడ్డి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఘనత బీఆర్ఎస్‌దేనన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీర్, కౌన్సిలర్ శిరీష రాజు పార్టీ నాయకులు నవాజ్ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే విడుదల చేయాలి

- దసరాకు పండుగకు ఒకనెల జీతం బోనస్ ఇవ్వాలి
- సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య

నవతెలంగాణ-జగదేవపూర్

మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలని సీఐటీయు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దసరా పండుగ సందర్భంగా గ్రామ ప్రజలు సంతోషంగా పండుగ చేసుకుంటే కార్మికుల కుటుంబాలు మాత్రం వేతనాలు రాక పస్తులతో గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దసరా సందర్భంగా కార్మికులందరికీ ఒక నెల జీతం బోనస్‌గా ఇవ్వాలన్నారు. తెలంగాణ ధనిక రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెల ఇవ్వాల్సిన సబ్బులు, నూనె ఇవ్వడం లేదని, గుర్తింపు కార్డులు ఇస్తామని తెలిపిన అమలుకు నోచుకోవడం లేదన్నారు. తీగుల్ గ్రామంలో మృతి చెందిన కుటుంబాలకు వెంటనే ఆర్థిక సహాయం అందించాలని, కలెక్టర్ ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలన్నారు. రూ.9,500తో కుటుంబాలు ఏ విధంగా గడుస్తాయని ప్రశ్నించారు. ప్రభుత్వ యంత్రాంగం వెంటనే జోక్యం చేసుకొని వేతనాలు ఇవ్వాలని, లేనిచో బతుకమ్మ పండుగ సందర్భంగా నిరసన వ్యక్తం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు నర్సింలు, కనుకవ్వ, సుజాత, నాగరాజు, యాదగిరి,



బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదానం

నవతెలంగాణ-చేర్యాల



పట్టణ కేంద్రంలోని చావడి వద్ద దేవి స్నేహ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చే సిన శ్రీ దుర్గాదేవి శరన్న వరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు మంగళవారం అమ్మవారు అన్నపూర్ణ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు బుక్క సంతోష్, పారమ్మ భాను, గంపరమేష్, పిన్నహరి, అయిత శంకర్, అయిత సంపత్, రాజు, కుమార్, చింటూ, కార్తిక్ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం కోసం చేసే ఖర్చులను లెక్కిస్తాం

- జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికల సందర్భంగా సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్‌రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికల సందర్భంగా ఎన్నికల్లో ప్రచారం కోసం చేసే ఖర్చులను ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన నాటి నుంచి అభ్యర్థుల ఖాతాలో ఖర్చులను లెక్కించడం జరుగుతుందన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల్లో ఉపయోగించే వాహనాలు, వస్తువులు, ఆహార పదార్థాలకు ఇతర ఖర్చులను లెక్కిస్తామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల సంఘం సూచించిన ధరలను పరిశీలించి స్థానిక డిమాండ్‌ను బట్టి ఆయా వస్తువులకు



ఉండాల్సిన ధరల విషయంలో సూచనలు, సలహాలు అందించాల్సిందిగా తెలిపారు. ఈ సమావేశంలో పొలిటికల్ పార్టీల ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి జే.మోహన్లాల్, బీజేపీ పార్టీ ప్రతినిధి బోగి శ్రీనివాస్, ఎంఐఎం పార్టీ ప్రతినిధి ఎండి మునీర్, వైఎస్ఆర్సిపి ప్రతినిధి టి.జగదీశ్వర్ గుప్తా, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధి జి.మధు, జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ అసిస్టెంట్ రిజిస్ట్రార్ అమృత్ సేన రెడ్డి, ఆర్డీవో జనార్దన్ రెడ్డి, డీఎస్ఓ తనూజ పాల్గొన్నారు.

అధికార పార్టీ ఎమ్మెల్యే, ఎంపీలు నియోజకవర్గానికి ఏమి చేశారు

- దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు

నవతెలంగాణ-తొగుట

తెలంగాణ రాష్ట్రం సాధించి 10 సంవత్సరాలు అవుతున్నా దుబ్బాక నియోజకవర్గానికి ఏమి అభివృద్ధి చేశారని ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు ప్రశ్నించారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని ఎల్లారెడ్డిపేట, పెద్ద మసాన్ పల్లి, బండారు పల్లి గ్రామాలలో యువకులు, మహిళలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాలు పూర్తి కావస్తున్నా నియోజకవర్గం ఏమి అభివృద్ధి కాలేదన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన రఘునందన్‌రావు ఏమి చేయలేదని ఆరోపించడం విడ్డూరంగా ఉందన్నారు. రెండు సంవత్సరాల క్రితం ఉప ఎన్నికల్లో గెలుపొంది తాను ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ప్రశ్నించామని పేర్కొన్నారు. 10 సంవత్సరాలు పూర్తి కావస్తున్నా 8 సంవత్సరాలు బీఆర్ఎస్ ఎంపీ, ప్రస్తుత బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్



రెడ్డి, ఎమ్మెల్యే కీర్తిశేషులు సోలిపేట రామ లింగారెడ్డిలు ఉండి ఏమి చేశారన్నారు. ఉపఎన్నికల్లో మీకు ఇచ్చిన హామీ ప్రకారం అభివృద్ధి చేసిన తరువాత మళ్ళీ ఓట్లు అడుగుతానని చెప్పాను, అదే మాట ప్రకారం మండలంలో గుంతలమయమైన రోడ్లను బాగు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు తుక్కాపూర్ సర్పంచ్ చిక్కుడు చంద్రం, సర్పంచ్ బొడ్డు నర్సింలు, ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు విభీషన్ రెడ్డి, నాయకులు స్వామి రెడ్డి, నర్సింహారెడ్డి, చంద్ర శేఖర్ గౌడ్, పరమేశ్వర్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి

- ఎమ్మార్పీఎస్ నాయకుడు భూపాల్



నవతెలంగాణ-మిరుదొడ్డి

ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు భూపాల్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏబీసీడీ వర్గీకరణ కోసం ఏళ్ల తరబడి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోరాటం చేసినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్సీ వర్గీకరణకు సహకరించాలన్నారు. ఎస్సీ వర్గీకరణతోనే అన్ని వర్గాల వారికి న్యాయం చేకూరుతుందని తెలిపారు. ప్రజల సమస్యలపై ప్రజా సంఘాల్లో పోరాటం చేసి, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమవుతుందని భావించి ఎమ్మార్పీఎస్‌లో చేరడం జరిగిందన్నారు.

బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు మేలు

- బీఆర్ఎస్‌లో చేరిన పద్మశాలిగడ్డ రెడ్డి సంఘం సభ్యులు

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని మెదక్ ఎంపీ, దుబ్బాక అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం దుబ్బాక మండలం పద్మశాలిగడ్డ గ్రామానికి చెందిన రెడ్డి సంఘం సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హయంలోనే అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతున్నాయని, తాజాగా సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలను ఉద్దేశించి రూపొందించారన్నారు. 10 ఏళ్ల పాలనలో దేశానికే ఆదర్శంగా నిలిచేలా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని, పని చేసే ప్రభుత్వాన్ని దీవించి వచ్చే ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి రావడానికి ప్రజలు ఓట్లు వేయలన్నారు.



తొలిసారి సీఎం ఆదేశాల మేరకు దుబ్బాక గడ్డపై పోటీ చేయనున్న తన విజయం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని నియోజకవర్గ ప్రజలకు కోరారు. దుబ్బాకలో మన ప్రభుత్వ హయంలోనే పనులు జరిగాయే తప్ప నిన్నగాక మొన్న గెలిచిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు దుబ్బాక గడ్డకు నయా పైస తేలేదన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో పద్మశాలి గడ్డ రెడ్డి సంఘం అధ్యక్షుడు మల్లారెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు రవీందర్ రెడ్డి, బాల్ రెడ్డి, రాంరెడ్డి, నారాయణరెడ్డి, రజినీకాంత్ రెడ్డి, ఉమారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, కాశిరెడ్డి, నారాయణరెడ్డి, తిరుపతి రెడ్డి, మల్లారెడ్డి, బబుల్ రెడ్డి, రాజిరెడ్డి ఉన్నారు.

రైతుల పొట్ట మీద కొడుతున్న ప్రతిపక్షాలు

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాంబరాజు

నవతెలంగాణ-అక్కన్నపేట

రైతుల పొట్ట మీద కొట్టడమే ప్రతిపక్షాల పని అని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెసరి సాంబరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని సీఎం కేసీఆర్ ఇక్కడ గౌరవెల్లి ప్రాజెక్టు విస్తీర్ణాన్ని పెంచారన్నారు. ఇది తట్టుకోలేని కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ పార్టీలు పనిగట్టుకుని కేసుల మీద కేసులు వేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్ హయాంలో ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రతిపక్ష పార్టీలకు పుట్టగతులు ఉండవని భావించిన వారు అమాయక రైతులను ఉసిగొలిపి, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతులు లేవని కేసులు వేయించి కెమెరాలు పెట్టించారని, పతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా న్యాయమే గెలుస్తుందని ఎన్నికల తర్వాత ప్రాజెక్టు ప్రారంభించుకుంటామని తెలియజేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్,



ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డిలు ఈ ప్రాజెక్టుని ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ఆనాడు రాజశేఖర్ రెడ్డి ప్రాజెక్టు ప్రారంభించినప్పుడు వీరికి గ్రీన్ ట్రిబ్యునల్ గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. లక్షల ఎకరాలకు నీరు అందించే ప్రాజెక్టుకు తరచూ అడ్డుపడుతూ రైతులను మోసం చేస్తున్నారన్నారు. కొండపోచమ్మ, రంగనాయక సాగర్ లాంటి ప్రాజెక్టులు పూర్తిచేసిన కేసీఆర్ కు గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేయడం పెద్ద పని కాదని, ప్రతిపక్షాలు తరచూ అడ్డుపడుతున్నారన్నారు. కనీసం కరీంనగర్‌లో పోటీ చేసి గెలవలేని పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ వచ్చి ఇలా మాట్లాడడం సమంజసం కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీజేపీలో చేరిన యువకులు



నవతెలంగాణ-తొగుట

మండలంలోని గు డికందుల, పెద్ద మసా న్‌పల్లి గ్రామాలలోని బీఆర్ఎస్ నాయకులు గుడికందుల బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మల్లుగారి కర్ణాకర్ రెడ్డి, గోరిట రవీందర్ రెడ్డి, చింత సాగర్ రెడ్డి, సోమన్న గళ్ళ ప్రశాంత్, కొలుపుల ప్రశాంత్, చింత బైరారెడ్డి దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి బిషన్ రెడ్డి, గుడి కందుల ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి యు.నవీన్ రెడ్డి ఉన్నారు.

సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నారు

- ఎమ్మెల్యే రఘునందన్ రావు

నవతెలంగాణ-రాయపోల్

సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నారని ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. మంగళవారం ఆరెపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ కాశ బోయిన నర్సింలు, వార్డు సభ్యులు కర్రోళ్ల దివ్య, గుళ్ల మహేశ్వరి, మాజీ వార్డు సభ్యులు రామన్న, భాస్కర్, బీఆర్ఎస్ మాజీ ఉపాధ్యక్షులు తుప్పతి కనకయ్య బీజేపీ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో హామీలను ఇచ్చి అవి నెరవేర్చక ముందే కొత్తగా మేనిఫెస్టో ప్రజల ముందుకు వచ్చిందని, ఒకవైపు నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఆత్మహత్యలు చేసుకుంటే వేలకు వేల రూపాయల సంక్షేమ



పథకాలను పెట్టి రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నారన్నారు. కేంద్రం నిధుల నుంచి అభివృద్ధి పనులు చేసి రాష్ట్ర ప్రభుత్వమే చేస్తుందని ప్రచారం చేసుకుంటున్నారు. దుబ్బాక నియోజకవర్గంలో మరొకసారి బీజేపీ జెండా ఎగడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ బీజేపీ ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మంకిడి స్వామి, సీనియర్ నాయకులు క్రిష్ణ పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థి విజయం కోసం అహర్నిశలు కృషి చేస్తా

- హైకోర్టు న్యాయవాది భైరవభట్ల చక్రధారి

నవతెలంగాణ-కొమురవెల్లి: పార్టీ అభ్యర్థి విజయం కోసం అహర్నిశలు కృషి చేస్తానని హైకోర్టు న్యాయవాది భైరవభట్ల చక్రధారి భైరవభట్ల చక్రధారి అన్నారు. మంగళవారం దూల్మిట్ట, మద్దూరు, చేర్యాల, కొమురవెల్లి, జనగామ, పార్టీనాయకులతో కలిసి కొమురవెల్లి మల్లన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి నాయకులతో హైదరాబాద్ తరలి వెళ్లారు. రాష్ట్ర బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి, ఈటెల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికేతరుడైన బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డిని జనగామలో ఓడిస్తామని, బీజేపీపార్టీ జన గామ అసెంబ్లీ టికెట్ ఎవరికి ఇచ్చినా పార్టీ అభ్యర్థి విజయం కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్, మహిళా మోర్చా నాయకులు ఉమారాణి, మండల అధ్యక్షులు దండ్యాల వెంకట్ రెడ్డి తదితరులున్నారు.



సీఎం విజయానికి వేదపండితుల ఏకగ్రీవ తీర్మానం



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణరాష్ట్ర సీఎం కేసీఆర్ మూడవ సారి గజ్వేల్ నుంచి పోటీ చేస్తుండడంతో ఆయన విజయానికి వేద పండితులందరు కృషి చేస్తామని గజ్వేల్ వేదపండితుల కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. మంగళవారం తీర్మానం పత్రాన్ని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ప్రతాప్ రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ మెజార్టీతో గెలుస్తారన్నారు. గజ్వేల్‌లో వేద పండితుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేశారని ఆయన గుర్తు చేశారు.

దేవాలయ మంజూరుకు సీఎంకు లేఖ

నవతెలంగాణ-అక్కన్నపేట

గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మెరామయాడి దేవాలయం మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం గిరిజన సంక్షేమ సంఘం హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు మాలోతు బీల్ నాయక్ సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో అత్యధికంగా గిరిజనులు ఉన్నారని, గిరిజన ఆరాధ్య దైవమైన సేవాలాల్ మేరమయాడి దేవాలయాన్ని దర్శించుకోవాలంటే మహారాష్ట్రలోని పారా లేదంటే అనంతపురం గుత్తి, బళ్లారి ప్రాంతానికి వెళ్లాల్సి



వస్తుందన్నారు. అయితే ఈ దేవాలయాన్ని హుస్నాబాద్ నియోజకవర్గంలో నిర్మించాలని దానికోసం రూ.50 కోట్లు, 10ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెసరి సాంబరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు యాస శ్రీనివాస్, గిరిజనులు, పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చిన జనం

నవతెలంగాణ-సిద్దిపేట

సీఎం కేసీఆర్ సిద్దిపేట పట్టణంలో మంగళవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ విజయవంతమైంది. నియోజకవర్గంలోని చిన్నకోడురు, నంగునూరు, సిద్దిపేట పట్టణం, సిద్దిపేట అర్బన్, సిద్దిపేటరూరల్, నారాయణరావుపేట మండలాలలోని గ్రామాల నుంచి సీఎం కేసీఆర్ బహిరంగ సభకు భారీగా జనం తరవచ్చారు. మంత్రి హరీష్‌రావుపై అభిమానంతో అభిమానులు వివిధ గ్రామాల నుంచి, డ్యాన్సులతో, నినాదాలు చేసుకుంటూ సభాస్థలికి చేరుకున్నారు.

దోమల నివారణకు పాటుపడాలి

నవతెలంగాణ-అక్కన్నపేట

మండలంలోని గౌరవెల్లి గ్రామంలో మంగళవారం ఏఎన్ఎం సారమ్మ ఆధ్వర్యంలో ఆశావర్కర్లు దోమల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కాలనీలలో దోమల మందులు పిచికారి చేయించారు. ఇంటి పరిసరాలలో, డబ్బాలలో ఇతర పాత్రల్లో నీరు నిల్వ ఉండనివ్వద్దని, దానివల్ల దోమలు పెరిగిపోతాయన్నారు. పాత్రలో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ జ్వరం సర్వే చేసి జ్వరం వచ్చిన వారికి మందులు అందించారు. అలాగే రక్త



పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ సాంబయ్య , మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ కొమురయ్య, సెక్రెటరీ నిర్మల, ఆశాలు, పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని శేరిపల్లి బందారం కాంగ్రెస్‌పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు జక్కుల స్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మరణించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎంపీటీసీ నవీన్, మాజీ సర్పంచ్ డాకూరి చంద్రం, హరిబాబు, రాజు, మహేందర్, సుధాకర్, చిన్న లింగం, భూపాల్, స్వామి, ప్రశాంత్ తదితరులున్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలతో బీజేపీ సత్తా చాటాలి

- ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆరేపల్లి మోహన్



నవతెలంగాణ-బెజ్జంకి

తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక నిధులు కేటాయించి బీజేపీ చేసిన అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఈ ఎన్నికల్లో మానకొండూర్ నియోజకవర్గంలో సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు ఆరేపల్లి మోహన్ ముఖ్య కార్యకర్తలకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆరేపల్లి మోహన్ మాట్లాడుతూ ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలు పట్టుదలతో పనిచేసి బీజేపీ విజయానికి ప్రధాన భూమిక పోషించాలని ముఖ్య కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.